వాయిస్ అఫ్ ప్రజలు
# వాయిస్ టుడే
TGTEL/25/A2649
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం – మననేత్రం
Follow
పేజీలు 10
బుధవారం, నవంబరు 12, 2025
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## విదేశీ విద్యార్థులకు అమెరికాలో ఎలాంటి అడ్డంకులు లేవు : ట్రంప్



విదేశాలకు చెందిన విద్యార్థులు అమెరికా లో చదువుకునేందుకు ఎలాంటి అడ్డంకులు లేవని ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టంచేశారు. విదేశీ విద్యార్థులు రావడం అమెరికాలోని వ్యాపారాలకు మంచిదేనని వ్యాఖ్యానించారు. ఇది దేశ ఉన్నత విద్యావ్యవస్థకు మద్దతుగా ఉంటుందని అభిప్రాయం వ్యక్తంచేశారు. అంతర్జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ.. 'విదేశాల నుంచి అమెరికాకు వస్తోన్న విద్యార్థుల సంఖ్యను సగానికి తగ్గించకూడదు. దానివల్ల మన విశ్వవిద్యాలయ, కళాశాల వ్యవస్థ నాశనమవుతుంది. నేను అలా జరగనివ్వను. ఇతర దేశాలకు చెందిన విద్యార్థులు ఉండటం మంచిది. నేను ప్రపంచంతో కలిసి ఉండాలని అనుకుంటున్న' అని వ్యాఖ్యానించారు.

# ముగిసిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్..





### క్యూలో ఉన్న వారికి ఓటు వేసేందుకు అవకాశం
### మాగంటి గోపీనాథ్ అకాల మృతితో ఉప ఎన్నిక
### ఈనెల 14న ఓట్ల లెక్కింపు.. బరిలో 58మంది అభ్యర్థులు

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ ముగిసింది. పోలింగ్ కేంద్రాల వద్ద గేట్లు మూసివేశారు. సాయంత్రం ఆరు గంటల వరకు క్యూ లైన్‌లో ఉన్న ఓటర్లకు ఓటు వేసేందుకు అధికారులు అవకాశం కల్పించారు. 2023లో బీఆర్ఎస్ నుంచి గెలుపొందిన మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అనివార్యమైంది. ఓట్ల లెక్కింపు ఈ నెల 14న జరగనుంది. జూబ్లీహిల్స్ బరిలో మొత్తం 58 మంది అభ్యర్థులు నిలిచారు. ప్రధానంగా బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ మధ్య హోరాహోరీ పోరు నెలకొంది. బీఆర్ఎస్ నుంచి మాగంటి గోపీనాథ్ భార్య మాగంటి సునీత, కాంగ్రెస్ నుంచి నవీన్ యాదవ్, బీజేపీ నుంచి లంకల దీపక్ రెడ్డి పోటీ చేశారు. గెలుపుపై ఆయా పార్టీల అభ్యర్థులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# నిందితులను వదిలే ప్రసక్తే లేదు



**న్యూఢిల్లీ, నవంబర్ 11, వాయిస్ టుడే**

ఢిల్లీ కారు పేలుడులో మరణించిన 12 మందికి న్యాయం చేస్తామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఈ దాడిని చాలా తీవ్రంగా పరిగణిస్తోందని, బాధ్యులైన వారందరినీ అరెస్ట్ చేసి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విషాద ఘటనపై ప్రధాని మోదీ తొలిసారిగా మాట్లాడారు. ఎర్రకోట సమీపంలో జరిగిన దాడి ఘటనపై విచారం వ్యక్తం చేశారు. దర్యాప్తు సంస్థలు నిందితుల కుట్రను ఛేదించి, అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటాయని పేర్కొన్నారు.ప్రధాని మోదీ రెండు రోజుల పాటు పర్యటనలో భాగంగా భూటాన్ వెళ్లారు. రాజధాని థింపులో జరిగిన కార్యక్రమంలో "ఈ రోజు చాలా బాధతో ఇక్కడికి వచ్చాను. నిన్న (సోమవారం) సాయంత్రం ఢిల్లీలో జరిగిన భయంకరమైన సంఘటన అందరినీ తీవ్రంగా కలిచివేసింది. బాధితుల కుటుంబాల బాధను అర్థం చేసుకున్నాను. యావత్ దేశం బాధితులకు అండగా నిలుస్తుంది. నిన్న రాత్రి అంతా ఈ సంఘటనను దర్యాప్తు చేస్తున్న అన్ని ఏజెన్సీలతో నేను టచ్‌లో ఉన్నాను. మన ఏజెన్సీలు త్వరలోనే ఈ దాడి కుట్రను ఛేదిస్తాయి. దీని వెనుక ఉన్న కుట్రదారులు ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదు. బాధ్యులైన వారందరినీ న్యాయస్థానానికి తీసుకువచ్చి శిక్ష పడేలా చేస్తాం" అని అన్నారు.

**సమగ్ర దర్యాప్తు చేసి, వివరాలు వెల్లడిస్తాం: రాజ్‌నాథ్‌సింగ్**

ఎర్రకోట సమీపంలో జరిగిన భారీ పేలుడుపై అగ్ర దర్యాప్తు సంస్థలు "వేగంగా, సమగ్రంగా" దర్యాప్తు చేస్తున్నాయని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మంగళవారం నాడు చెప్పారు. ఆ దాడి వెనుక ఉన్న వారిని అరెస్ట్ చేసి, శిక్షపడేలా చేస్తామని, త్వరలో వివరాలు వెల్లడిస్తామన్నారు. మనోహర్ పరికర్ ఇన్స్టిట్యూట్ ఫర్ డిఫెన్స్ స్టడీస్ అండ్ అనాలిసిస్ (%వీూ-×ఙూూ%)లో జరిగిన "ఢిల్లీ డిఫెన్స్ డైలాగ్"లో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ మాట్లాడుతూ.. 12 మంది మరణానికి కారణమైన పేలుడు ఘటనపై విచారం వ్యక్తం చేశారు."నిన్న ఢిల్లీలో జరిగిన విషాద ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబాలకు భగవంతుడు ధైర్యాన్ని ఇవ్వాలి. దేశంలోని ప్రముఖ దర్యాప్తు సంస్థలు ఈ సంఘటనపై వేగంగా, వివరంగా విచారణ జరుపుతున్నాయని నేను హామీ ఇస్తున్నాను. త్వరలో దాడికి సంబంధించిన అన్ని వివరాలు వెల్లడిస్తాం. ఢిల్లీలో ఈ విషాదానికి కారణమైన వారిని ఎట్టి

(మిగతా 2వ పేజీలో)

# అందెశ్రీ పాడె మోసిన రేవంత్

### పద్మశ్రీ ఇవ్వాలని కేంద్రాన్ని కోరతామన్న సీఎం



**హైదరాబాద్, నవంబర్ 11, (వాయిస్‌టుడే)**

ప్రముఖ కవి, రాష్ట్ర గేయ రచయిత అందెశ్రీ అంత్యక్రియలు ఘట్‌కేసర్‌లో ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో పూర్తయ్యాయి. ఈ అంతిమ సంస్కారాలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. అంత్యక్రియల్లో పాల్గొని సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా కవి అందెశ్రీ పాడెను మోశారు. అందెశ్రీ పట్ల తనకున్న గౌరవాన్ని, ప్రేమను చాటుకున్నారు. అందెశ్రీ కుటుంబసభ్యులు, బంధువులు, సన్నిహితులు, ఆయన అభిమానులు పెద్ద సంఖ్యలో అంత్యక్ర ియల్లో పాల్గొని కడసారి వీడ్కోలు పలికారు.అంతకుముందు లాలాపేట్ నుంచి తార్నాక, ఉప్పల్ మీదుగా ఘట్‌కేసర్‌లోని ఎన్ఎఫ్‌సీ నగర్ వరకు అందెశ్రీ అంతిమయాత్ర కొనసాగింది. అనంతరం పోలీసు లాంఛనాలతో ప్రభుత్వం అధికారికంగా అందెశ్రీ అంత్యక్రియలు నిర్వహించి ప్రజాకవిని సాగనంపింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తదితరులు అశ్రు నయనాలతో అందెశ్రీకి వీడ్కోలు పలికారు.

**అందెశ్రీ కుటుంబానికి అండగా నిలిచిన తెలంగాణ ప్రభుత్వం**

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'అందెశ్రీ రాసిన ప్రతిపాట ప్రజా జీవితంలోంచి పుట్టుకొచ్చింది. అందెశ్రీ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తాం. అందెశ్రీ స్మృతివనం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర సాధనలో అందెశ్రీ పాత్ర మరువలేనిది. రక్తాన్ని చెమటగా, పాటగా మార్చి ప్రజలకు అందించారు. అందెశ్రీతో నాది సోదర అనుబంధం. ఆయన లేకపోవడం నాకు వ్యక్తిగతంగా లోటు. అందెశ్రీకి పద్మశ్రీ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరతాం. కిషన్ రెడ్డి, బండి సంజయ్ దీనిపై సహకరించాలి' అన్నారు.

**నివాసంలో కుప్పకూలిపోయిన అందెశ్రీ**

సోమవారం ఉదయం అందెశ్రీ తన ఇంట్లో తీవ్ర అస్వస్థతకు గురై కన్నుమూశారు. అయితే వాష్ రూం వద్ద కుప్పకూలిపోయినట్లు గుర్తించిన కుటుంబసభ్యులు అందెశ్రీని గాంధీ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన డాక్టర్లు అప్పటికే ఆయన మృతిచెందారని తెలిపారు. అందెశ్రీ చనిపోయి అదివరకే 5 నుంచి 6 గంటలు అయి ఉండొచ్చునని గాంధీ డాక్టర్ ఒకరు తెలిపారు. అందెశ్రీ మృతిపట్ల తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు, కేసీఆర్, కేటీఆర్, కేంద్ర మంత్రులు

(మిగతా 2వ పేజీలో)



## కొమ్మపల్లి గురకుల పాఠశాలలో కవిత

### పిల్లలకు హెల్త్ క్యాంపు నిర్వహించాలి
### సిబ్బందిని నియమించాలి

నల్గొండ : నల్లగొండ జిల్లా, దేవరకొండ మండలం కొమ్మపల్లి గురుకుల పాఠశాలను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మంగళవారం సందర్శించారు. గురుకులంలో పరిస్థితులు, ఇతర సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. కవిత మాట్లాడుతూ దేవరకొండ ఎస్టీ బాలుర రెసిడెన్షియల్ హాస్టల్ లో ఉన్నాం. ఇక్కడి హాస్టల్ గురించి నేను ఒక రోజు పేపర్ లో వార్త చదివా. భారీగా వర్షం పడటంతో మోకాళ్లలోతు నీళ్ల నుంచి విద్యార్థులు బయటకు వచ్చారు. అప్పుడే ఈ స్కూల్ ను విజిట్ చేయాలనుకున్నా. ఇక్కడ వచ్చి చూస్తే

(మిగతా 2వ పేజీలో)

## ఎవరీ డాక్టర్ ఉమర్ మహమ్మద్.. ఆ సూసైడ్ బాంబర్ డీటైల్స్ ఇవే!




న్యూఢిల్లీ నవంబర్ 11 : ఢిల్లీ కారు బాంబు పేలుడులో సూత్రధారిగా డాక్టర్ ఉమర్ మహమ్మద్ ను భద్రతాధికారులు అనుమానిస్తున్నారు. రెడ్ ఫోర్ట్ మెట్రో స్టేషన్ వద్ద పేలిన కారులో అతనే ఉన్నట్లు కూడా భావిస్తున్నారు. బహుషా అతను ఆత్మహుతి దాడికి పాల్పడి ఉంటారని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. హుందయ్ ఐ20 తెలుపు రంగు కారులో అతను ప్రయాణించాడు.

**ఎవరీ ఉమర్ మహ్మద్.. డాక్టర్ నుంచి టెర్రరిస్టుగా ఎలా?**

డాక్టర్ ఉమర్ మహమ్మద్ 1989 ఫిబ్రవరి 24వ తేదీన జన్మించాడు. పుల్వామాలోని కోయిల్ గ్రామం అతనిది. తండ్రి జీహెచ్ నబీ భట్, ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పని చేసి 10 సంవత్సరాల క్రితం ఉద్యోగం మానేసినట్లు సమాచారం. తల్లి షమీమా బానో, గృహిణి. శ్రీనగర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఉమర్ ఎంబీబీఎస్, ఎండీ పూర్తి చేశాడు. అనంతనాగ్‌లోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలో కొన్నాళ్లు సీనియర్ రెసిడెంట్‌గా పని చేసిన అనంతరం పరీదాబాద్‌లోని అల్ ఫలాహ్ యూనివర్సిటీ వైద్య విభాగంలో అసిస్టెంట్ ఫ్రొఫెసర్‌గా చేరాడు. అక్కడ పనిచేస్తున్నపటినుంచి

(మిగతా 2వ పేజీలో)

# సనాతన ధర్మ పరిరక్షణ బోర్డును ఏర్పాటు చేయాలి

### ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ డిమాండ్



అమరావతి నవంబర్ 11 : సనాతన ధర్మ పరిరక్షణ బోర్డును ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ డిమాండ్ చేశారు. సెక్యులరిజం రెండు మార్గాల్లో ఉంటుందని, మత విశ్వాసాల రక్షణ, గౌరవం అంశంలో రాజీ ఉండదని ఆయన అన్నారు. మన సనాతన ధర్మం అత్యంత ప్రాచీనమైందని, నాగరికతతో ఆ ధర్మం వర్ధిల్లుతున్నదని, ఇలాంటి సమయాల్లో సనాతన ధర్మ పరిరక్షణ బోర్డును ఏర్పాటు చేయాలని ఆయన అభిప్రాయపడ్డారు. తన ఎక్స్ అకౌంట్‌లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇవాళ ఓ పోస్టు చేశారు. ఆ పోస్టులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందూ సమాజం కోసం ఆ బోర్డు ఉండాలన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం కేవలం యాత్రా స్థలం మాత్రమే కాదు అని, అది పవిత్ర ఆధ్యాత్మిక యాత్రకు కేంద్రమని, తిరుపతి లడ్డూ కేవలం స్వీటు మాత్రమే కాదు అని, అదొక భావోద్వేగం అన్నారు. మన స్నేహితులు, కుటుంబీకులు, దగ్గరవారికి ఆ లడ్డూను ఎంతో ప్రేమతో పంచిపెడుతామని పవన్ కళ్యాణ్ అన్నారు. ఇది మనలో ఉన్న సామూహిక నమ్మకానికి, విశ్వాసాన్ని చాటుతుందన్నారు. ప్రతి ఏడాది సగటున

(మిగతా 2వ పేజీలో)

# ముగింపు దిశగా అమెరికా షట్‌డౌన్




న్యూయార్క్, నవంబర్ 10 : అమెరికా చరిత్రలోనే అత్యంత సుదీర్ఘంగా, 40 రోజులుగా కొనసాగుతున్న ప్రభుత్వ షట్‌డౌన్‌కు తెరపడే సూచనలు కనిపిస్తున్నాయి. ప్రభుత్వ కార్యకలాపాలను పునరుద్ధరించేందుకు ఉద్దేశించిన కీలక బిల్లుకు అమెరికా సెనేట్ ఆమోదముద్ర వేసింది. ఇరుపక్షాల మధ్య కుదిరిన ఈ ఒప్పందాన్ని ఇప్పుడు తుది ఆమోదం కోసం హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్‌కు పంపనున్నారుడెమొక్రాటిక్ సెనేటర్లు జీన్ షాహీన్, మ్యాగీ హసన్.. రిపబ్లికన్ లీడర్ జాన్ థూన్, వైట్‌హౌస్ ప్రతినిధులతో కలిసి వారాంతంలో జరిపిన చర్చలు ఫలించాయి. ఈ బిల్లు ప్రకారం

(మిగతా 2వ పేజీలో)

# అందెశ్రీ పాడె మోసిన రేవంత్



కిషన్ రెడ్డి, బండి సంజయ్, ప్రధాని మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు సహా పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు. సాహితీ ప్రపంచంలో ఆయన లేని లోటు పూడ్చలేనిదన్నారు. తెలంగాణ ఉద్యమంలో, స్ఫూర్తిని రగిలించడంలో ఆయన పాత్ర మరిచిపోలేమన్నారు.

**కుటుంబంలో ఒకరికి ఉద్యోగం**

తెలంగాణ ఉద్యమానికి తన పాటతో ప్రాణం పోసిన దిగ్గజ కవి, రచయిత అందెశ్రీ మరణం రాష్ట్రానికి తీరని లోటని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. సోమవారం అనారోగ్యంతో మృతి చెందిన అందెశ్రీ అంత్యక్రియలు మంగళవారం ఘట్ కేసర్‌లోని ఆయన స్వగ్రామంలో ప్రభుత్వ లాంఛనాలతో జరిగాయి. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ఈ అంతిమయాత్రలో పాల్గొని.. పాడె మోసి ఆయనకు కన్నీటి వీడ్కోలు పలకడం అందరి హృదయాలను కదిలించింది. మంత్రులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారుఈ సందర్భంగా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి.. అందెశ్రీ తన జీవితాన్ని, గళాన్ని, కలాన్ని నిస్వార్థంగా తెలంగాణ సమాజానికే అంకితమిచ్చారని కొనియాడారు. ఆయన చివరి రోజు వరకు సాధారణ జీవితం గడిపిన మహనీయుడని గుర్తు చేసుకున్నారు. దివంగత కవి కుటుంబానికి అండగా నిలబడతామని ప్రకటిస్తూ.. ఆయన కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని సీఎం హామీ ఇచ్చారుఅంతేకాక.. తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన ఆయన రచించిన 'జయ జయహే తెలంగాణ' పాటను పాఠ్యాంశంగా పాఠశాల సిలబస్‌లో చేరుస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. అందెశ్రీ రచనలన్నింటినీ సేకరించి పుస్తక రూపంలో తీసుకొచ్చి.. రాష్ట్రంలోని అన్ని గ్రంథాలయాలలో అందుబాటులో ఉంచుతామని హామీ ఇచ్చారు. ఆయన రాసిన 'నిప్పుల వాగు' పుస్తకం ఒక మార్గదర్శిగా నిలిచిందని అభిప్రాయపడ్డారుఅందెశ్రీ వ్యక్తిగతంగా తనకు చాలా దగ్గరి వ్యక్తి అని.. ఆయన లేని లోటు తన కుటుంబానికి వ్యక్తిగతంగా తీరని నష్టమని సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన చెందారు. గతంలో గద్దర్ పాటతో పాటు, అందెశ్రీ పాట కూడా ఉద్యమానికి ఎంతో బలాన్ని ఇచ్చిందని అన్నారు. ఆయన పేరు మీద ఒక స్మృతివనం ఏర్పాటు చేయాలని కూడా ప్రభుత్వం నిర్ణయించిందిచివరిగా.. అందెశ్రీకి పద్మశ్రీ గౌరవం దక్కాలని గతేడాది కేంద్రానికి లేఖ రాసినా రాలేదని గుర్తు చేశారు. ఈసారి కూడా కేంద్రానికి లేఖ రాస్తామని.. ఈ విషయంలో కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి సహకరించాలని ఆయన కోరారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కలిసి అందెశ్రీకి ఆ గౌరవాన్ని దక్కేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## నటుడు ధర్మేంద్ర మృతి వార్తలపై హేమా మాలిని తీవ్ర ఆగ్రహం!



న్యూ డిల్లీ నవంబర్ 11 : బీప్రముఖ బాలీవుడ్ నటుడు ధర్మేంద్ర మృతి చెందారంటూ మంగళవారం ఉదయం మీడియాలో వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలను ఖండించింది ధర్మేంద్ర భార్య నటి హేమ మాలిని. ధర్మేంద్ర చికిత్సకు స్పందిస్తూ కోలుకుంటున్న సమయంలో ఆయన మరణించారంటూ వచ్చిన పుకార్లపై ఆమె తన ఆవేదనను వ్యక్తం చేసింది.ధర్మేంద్ర మృతి చెందారంటూ వస్తున్న వార్తలపై హేమా మాలిని స్పందిస్తూ.. ప్రస్తుతం జరుగుతున్నది క్షమించరానిది! చికిత్సకు స్పందించి, కోలుకుంటున్న వ్యక్తి గురించి బాధ్యత కలిగిన ఛానెల్‌లు తప్పుడు వార్తలను ఎలా ప్రచారం చేయగలవు? ఇది అత్యంత అగౌరవంగా, బాధ్యతారాహిత్యంగా ఉంది. దయచేసి మా కుటుంబానికి ప్రైవసీతో పాటు అవసరానికి తగిన గౌరవం ఇవ్వండి అని హేమమాలిని రాసుకోచ్చింది. ప్రస్తుతం ధర్మేంద్ర ముంబైలోని బ్రీచ్ క్యాండీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా.. ధర్మేంద్ర ఆరోగ్యంపై ఇప్పటికే అతడి కూతురు నటి ఈషా డియోల్ సోషల్ మీడియా వేదికగా క్లారిటీనిచ్చింది.

## బీహార్ ఎన్నికలు.. బీజేపీ కూటమికే ఆ సామాజిక వర్గాల ఓట్లు!

### బీజేపీ వైపు మొగ్గు చూపిన ఓబీసీ, ఎస్సీ ఓటర్లు
### కాంగ్రెస్‌కు ఓటేసిన 78 శాతం మంది ముస్లింలు
### ప్రభావం చూపని ప్రశాంత్ కిశోర్ పార్టీ




బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ-జేడీయూ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి ఘన విజయం సాధిస్తుందని ఎగ్జిట్ పోల్ సర్వే ఫలితాలు తెలుపుతున్నాయి. ఎగ్జిట్ పోల్ ఫలితాల సరళిని పరిశీలిస్తే ఎన్డీయేకు 145 నుంచి 150 సీట్లు, మహాఘట్‌బంధన్‌కు 90 సీట్ల వరకు రావొచ్చని అంచనా. అన్ని సర్వేలు కూడా బీజేపీ కూటమి వైపే మొగ్గు చూపాయి. ఈ నేపథ్యంలో బీహార్‌లో ఏ సామాజిక వర్గం ఎక్కువగా ఎవరి వైపు మొగ్గు చూపిందనే విషయాలను కొన్ని ఎగ్జిట్ పోల్ సంస్థలు వెల్లడించాయి. మంగళవారం సాయంత్రం విడుదలైన ఎగ్జిట్ పోల్ డేటా ప్రకారం, బీహార్‌లో ఓబీసీలు, ఎస్సీ సామాజిక వర్గాలు బీజేపీ, ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ నేతృత్వంలోని జేడీయూకు అనుకూలంగా ఓట్లు వేసినట్లు తెలుస్తోంది. ఓబీసీ ఓటర్లలో 51 శాతం మంది, ఎస్సీ ఓటర్లలో 49 శాతం మంది బీజేపీ, జేడీయూ కూటమికి అనుకూలంగా ఓట్లు వేశారని మాట్రిజ్ ఎగ్జిట్ పోల్ డేటా వెల్లడించింది. అదే సమయంలో ముస్లిం వర్గం ఓట్లు 78 శాతం వరకు ఆర్జేడీ, కాంగ్రెస్ నేతృత్వంలోని మహాఘట్‌బంధన్‌కు పడి ఉంటాయని తెలిపింది. ఎన్డీయే వైపు జనరల్‌లో మొగ్గు చూపిన వారు 69 శాతం, ఓబీసీలు 51 శాతం, ఎస్సీలు 49 శాతం, ముస్లింలు 10 శాతం ఉన్నారని ఈ ఫలితాల సరళిని బట్టి తెలుస్తోంది. మహాఘట్‌బంధన్ వైపు జనరల్‌లో మొగ్గు చూపిన వారు 15 శాతం, ఓబీసీలు 39 శాతం, ఎస్సీలు 38 శాతం, ముస్లింలు 78 శాతం ఉన్నారని ఈ ఫలితాల సరళిని బట్టి తెలుస్తోంది. ప్రశాంత్ కిశోర్ నేతృత్వంలోని జన్ సురాజ్ పార్టీకి జనరల్‌లో మొగ్గు చూపిన వారు 7 శాతం, ఓబీసీలు 4 శాతం, ఎస్సీలు 5 శాతం, ముస్లింలు 4 శాతం ఉన్నారని ఈ ఫలితాల సరళిని బట్టి తెలుస్తోంది.

### జూబ్లీహిల్స్‌లో నాన్ లోకల్ నాయకులపై


## ఎన్నికల సంఘం ఆగ్రహం

### కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, రామచంద్ర నాయక్, ఎమ్మెల్సీ శంకర్ లపై చర్యలకు ఆదేశం

హైదరాబాద్ నవంబర్ 11 : జూబ్లీహిల్స్‌లో నాన్ లోకల్ నాయకులపై ఎన్నికల సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, రామచంద్ర నాయక్, ఎమ్మెల్సీ శంకర్ పోలింగ్ బూత్‌కు రావడంపై సీరియస్ అయింది. ఓటర్లను ప్రభావితం చేసేలా తిరుగుతున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.స్థానికేతరులైన పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులు నియోజకవర్గంలో యధేచ్ఛగా తిరుగుతున్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తూ అక్రమాలకు తెరతీశారు. రహమత్‌నగర్ డివిజన్ ఎస్‌డీపీ హోటల్ వద్ద కాంగ్రెస్ ఎమ్మెల్సీ శంకర్ తన అనుచరులతో హల్‌చల్ చేశారు. మరో పోలింగ్ బూత్ వద్ద కాంగ్రెస్ ఎమ్మెల్యే రామచందర్ నాయక్ పెత్తనం చలాయించారు. వెంగళరావునగర్ పోలింగ్ బూత్ వద్ద సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి భర్త మట్టా దయానంద్ ఉన్నారు. ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.. రహమత్ నగర్ పోలింగ్ కేంద్రం వద్ద కూర్చొని ఓటర్లతో మాట్లాడారు. దీంతో ఓటర్లను ప్రభావితం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ నేతలు ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశారు.




## బాంబు పేలుడు నేపద్యంలో మూడు రోజుల పాటు ఎర్రకోట బంద్



న్యూఢిల్లీ నవంబర్ 11 : దేశ రాజధాని ఢిల్లీలో ఉన్న ఎర్రకోట సమీపంలో సోమవారం రాత్రి ఏడు గంటలకు కారు పేలుడు ఘటన జరిగిన విషయం తెలిసిందే. ఆ పేలుడు ధాటికి 13 మంది మృతిచెందగా, 20 మంది వరకు గాయపడ్డారు. అయితే ఈ నేపథ్యంలో ఎర్రకోటను బంద్ చేశారు. రాబోయే మూడు రోజుల పాటు విజిటర్స్‌కు ఎర్రకోట బంద్ ఉంటుందని అధికారులు చెప్పారు. ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా దీనిపై ప్రకటన చేసింది. కారు బాంబు పేలుడు జరిగిన ప్రదేశంలో ప్రస్తుతం ఫోరెన్సిక్ ఇన్వెస్టిగేషన్ జరుగుతున్నది. అయితే ప్రజలు భారీ స్థాయిలో గుమ్మికూడే అవకాశం ఉన్న నేపథ్యంలో ఎర్రకోటను బంద్ చేస్తున్నట్లు ఏఎస్ఐ ప్రకటించింది.కారు పేలుడుకు, ఫరీదాబాద్ టెర్రర్ మాడ్యూల్‌కు లింకు ఉన్నట్లు ప్రాథమిక విచారణ ద్వారా వెల్లడవుతున్నది. పేలడు కోసం డిటోనేటర్లు వాడినట్లు అనుమానిస్తున్నారు. అమోనియం నైట్రేట్ రసాయనం వాడి ఉంటారని భావిస్తున్నారు. సూసైడ్ బాంబర్ డాక్టర్ ఉమర్ మహమ్మద్ పేలుడుకు ముందు తన కారును ఎర్రకోట పార్కింగ్ ఏరియాలో సుమారు మూడు గంటల పాటు పార్కింగ్ చేశాడు. పేలుడు విచారణ చేపడుతున్న పోలీసులు.. పుల్వామాలో ఉన్న డాక్టర్ ఉమర్ ఫ్యామిలీని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనతో లింకున్న నలుగుర్ని ఇప్పటి వరకు అరెస్టు చేశారు. రెడ్‌ఫోర్ట్ మెట్రో స్టేషన్‌ను ఇవాళ మూసివేశారు.

## ఎవరీ డాక్టర్ ఉమర్ మహమ్మద్.. ఆ సూసైడ్ బాంబర్ డీటైల్స్ ఇవే!

సోషల్ మీడియా ద్వారా టెర్రర్ భావజాలానికి డాక్టర్ ఉమర్ ఆకర్షితులైనట్లు తెలుస్తోంది.పుల్వామాకు చెందిన ఈ డాక్టర్.. ఫరీదాబాద్‌లో ప్రస్తుతం అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నాడు. అయితే ఇటీవల అక్కడ బయటపడిన టెర్రర్ మాడ్యూల్‌తో అతనికి సంబంధం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఇటీవల జమ్మూ కాశ్మీర్‌లో నిర్వహించిన టెర్రర్ ఆపరేషన్‌లో పలువురు డాక్టర్లను పోలీసులు అరెస్టు చేశారు. ఇందులో అదీల్ అహ్మద్ రాథర్, ముజామిల్ షకీల్ అనే డాక్టర్లు ఫరీదాబాద్‌లో ఉన్న అల్ ఫలాహ్ మెడికల్ కాలేజీలో ఉమర్‌తో పాటు కలిసి పనిచేశారు. ఆ ఇద్దరి డాక్టర్లతో ఉమర్‌కు సంబంధాలు ఉన్నట్లు భద్రతాధికారులు అనుమానిస్తున్నారు. అయితే ఇదంతా తెలుసుకున్న ఉమర్ ఎక్కడ దొరికిపోతానేమోనన్న భయంతో ఆత్మాహుతి దాడికి పాల్పడి ఉంటారని అనుకుంటున్నారు.

**ఉమర్ చిన్నప్పటి నుంచి పుస్తకాల పురుగు : మేన కోడలు**

చిన్నప్పటి నుంచి కూడా ఉమర్ పుస్తకాల పురుగు అని అతని మేన కోడలు ముజామిల్ చెబుతున్నారు. ఉమర్ ఎక్కువగా ఒంటరిగా ఉండేందుకు ఇష్టపడుతాడని చెప్పింది. చిన్నతనం నుంచి అతను అంతర్ముఖుడే. అతనికి ఎక్కువగా ఫ్రెండ్స్ లేరు. కేవలం స్టడీస్, వర్క్ మీదనే అతను ఫోకస్ చేసేవాడని మేనకోడలు తెలిపింది.ఫరీదాబాద్ కాలేజీలో ఫ్యాకల్టీగా చేస్తున్నట్లు పేర్కొన్నది. శుక్రవారం ఫోన్ చేశాడని, పరీక్షల వల్ల బిజీగా ఉన్నానని, మూడు రోజుల తర్వాత ఇంటికి రానున్నట్లు చెప్పాడు. చిన్నప్పటి నుంచి రిజర్వ్‌గా ఉండే వ్యక్తి అని ముజామిల్ పేర్కొన్నది. ఉగ్ర కార్యకలాపాల్లో పాల్గొనే వ్యక్తి కాదు అని ఆమె స్పష్టం చేసింది. ఉమర్‌ను చదివించేందుకు చాలా కష్టపడ్డామని, కానీ దీన్ని నమ్మలేకపోతున్నట్లు ఆమె చెప్పింది. రెండు నెలల క్రితం చివరి సారి కశ్మీర్‌ను విజిట్ చేసినట్లు ఆమె తెలిపింది.

## నిందితులను వదిలే ప్రసక్తే లేదు

పరిస్థితుల్లోనూ వదిలిపెట్టం" అని అన్నారు. నవంబర్ 10న సాయంత్రం 6:52 గంటలకు ఎర్రకోట సమీపంలో ఓ హ్యుందాయ్ i20లో భారీ పేలుడు సంభవించింది. ఈ ప్రమాదంలో పలు కార్లు, బైక్స్ ధ్వంసమయ్యాయి. నిన్న 9 మంది చనిపోగా, మంగళవారం మరో ముగ్గురు చనిపోయారు. దాంతో మృతుల సంఖ్య 12కి చేరింది.

## కొమ్మపల్లి గురకుల పాఠశాలలో కవిత

ఇది లోతట్టు ప్రాంతం, స్కూల్ కు కాంపౌండ్ వాల్ లేదని అన్నారు. విద్యార్థులకు మినిమమ్ ఫెసిలిటీస్ లేవు. హాస్టల్ ఉంది. కానీ క్లాస్ రూమ్, స్కూల్ లేదు. పిల్లలు పడుకునే చోటే చదవు కోవటమనేది దారుణం. చాలా దయనీయం. శానిటేషన్ కోసం కూడా పిలిస్తే ఇద్దరే వర్కర్లు వచ్చినట్లు తెలిసింది. 450 మంది పిల్లలు ఉన్న చోట ఇద్దరే వర్కర్లు బాత్ రూమ్స్ క్లీన్ చేయటం బాధాకరం. పిల్లలకు ధోబి లేదు. వాళ్ల పనులు వాళ్లే చేసుకుంటున్నారు. స్కూల్ కు సంబంధించి 5 ఎకరాలు స్థలం ఉండేది. దాదాపు 2 ఎకరాలు ఎన్ క్రోచ్ మెంట్ అయ్యింది. పూర్తిగా స్థలాన్ని పంచనామా చేసి ఎన్ క్రోచ్ మెంట్ అయిన ల్యాండ్ ను గుర్తించాలని కలెక్టర్ ను కోరుతున్నా. అదే విధంగా స్కూల్ కు కాంపౌండ్ వాల్ నిర్మించాలి. స్కూల్ భవనం కట్టేందుకు కూడా టెండర్లు పిలవాలి. విద్యార్థులకు ఫుల్ టైమ్ ధోబి ఉండాలి. పౌష్టికాహారం లోపం కూడా ఉన్నట్లు తెలిసింది. పిల్లలకు రెగ్యులర్ గా హెల్త్ క్యాంప్ లు నిర్వహించాలి. ఇక్కడి విద్యార్థులు ఆటల్లో ముందున్నారని తెలిసింది. వారిని ఆ దిశగా ఎంకరేజ్ చేస్తూ సౌకర్యాలు కల్పించాలని ఆర్డీవో, కలెక్టర్ ను కోరుతున్నా. చిన్న గది ఉన్న సరే వంట వాళ్లు, మిగతా వర్కర్లు పిల్లల కోసం ఎంతో కష్టపడుతున్నారు. హాస్టల్స్ లో రాత్రి పూట టీచర్లకు డ్యూటీ వేస్తున్నారు. దాని కారణంగా టీచర్లు అలిసి పోతున్నారు. హాస్టల్స్ లో నైట్ డ్యూటీ కోసం వేరే సిబ్బందిని నియమించాలని అన్నారు.

## సనాతన ధర్మ పరిరక్షణ బోర్డును ఏర్పాటు చేయాలి

2. 5 కోట్ల మంది భక్తుల తిరుమలను దర్శించుకుంటారని, సనాతన విధానాలు అవలంబిస్తున్న వారి మనోభావాలను దెబ్బతీయాలని చూసినా, లేక హేళన చేసినా, అది కేవలం బాధను మాత్రమే కలిగించదు అని, లక్షలాది మంది భక్తుల నమ్మకాన్ని దెబ్బతీసినట్లు అవుతుందని పవన్ కళ్యాణ్ అన్నారు.డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన ఎక్స్‌లో తిరుపతి లడ్డూపై ఓ పత్రిక రాసిన కథనాన్ని రీపోస్టు చేశారు. టీటీడీ లడ్డూ తయారీ కోసం ఉత్తరాఖండ్‌కు చెందిన డెయిరీ సంస్థ నెయ్యి సరఫరాలో అక్రమాలకు పాల్పడినట్లు ఆ కథనం పేర్కొన్నది. ఒక్క పాలచుక్కను కూడా సేకరించని ఆ సంస్థ ఎలా 68 లక్షల కేజీ నెయ్యిని సరఫరా చేసిందని కథనంలో ప్రశ్నించారు. 2019 నుంచి 2024 వరకు ఆ డెయిరీ సంస్థ సుమారు 250 కోట్ల ఖరీదైన నెయ్యిని టీటీడీకి సరఫరా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.

## ముగింపు దిశగా అమెరికా షట్‌డౌన్

చాలా ఫెడరల్ ఏజెన్సీలకు జనవరి వరకు నిధులు అందుతాయి. షట్‌డౌన్ కారణంగా ప్రభావితమైన ఫెడరల్ ఉద్యోగులందరికీ బకాయిపడ్డ జీతాలను చెల్లించే ందుకు హామీ ఇచ్చారు.ఆసక్తికరంగా సెనేట్‌లోని డెమొక్రాటిక్ పార్టీ నేత చక్ షుమర్ ఈ బిల్లును వ్యతిరేకించారు. ఆరోగ్య సంరక్షణ చట్టం కింద సబ్సిడీల వంటి సమస్యలను పరిష్కరించలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అయినప్పటికీ 8 మంది డెమొక్రాటిక్ సెనేటర్లు పార్టీ వైఖరిని పక్కనపెట్టి బిల్లుకు మద్దతు పలకడంతో 60 ఓట్ల మెజారిటీతో ఇది ఆమోదం పొందింది.ఈ చట్టం ద్వారా షట్‌డౌన్ సమయంలో అధ్యక్షుడు ట్రంప్ తొలగించిన ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకుంటారు. అలాగే 2026 ఆర్థిక సంవత్సరం వరకు ఫుడ్ స్టాంప్ కార్యక్రమానికి నిధుల కొరత లేకుండా చూస్తారు. ఇది ప్రభుత్వ సహాయంపై ఆధారపడిన తక్కువ ఆదాయ కుటుంబాలకు పెద్ద ఊరట.షట్‌డౌన్ కారణంగా దేశవ్యాప్తంగా విమాన ప్రయాణాలతో సహా అనేక ఫెడరల్ సేవలకు తీవ్ర అంతరాయం కలిగింది. ఆదివారం వేలాది విమానాలు రద్దయ్యాయి. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌లో సిబ్బంది కొరత కారణంగా విమాన సర్వీసులను 4 శాతం తగ్గించాలని ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశించింది. థ్యాంక్స్‌గివింగ్ సెలవుల ముందు ప్రయాణికుల్లో ఇది ఆందోళన రేపింది.ఈ బిల్లుకు హౌస్ కూడా వేగంగా ఆమోదం తెలుపుతుందని, తద్వారా వారాల తరబడి నిలిచిపోయిన ప్రభుత్వ కార్యకలాపాలు తిరిగి ప్రారంభమవుతాయని, ఉద్యోగులకు, ప్రజలకు ఊరట లభిస్తుందని ఇరుపక్షాల నేతలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు

## మరో ప్రైవేటు ట్రావెల్స్ బస్సు దగ్ధం



నల్గొండ : రాష్ట్రంలో మరో ఘోర బస్సు ప్రమాదం జరిగింది. విజయవాడ-హైదరాబాద్ హైవేపై నల్గొండ జిల్లా చిట్యాల మండలం వెలిమినేడు వద్ద 'విహారి' ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అందులో ఉన్న 29 మంది ప్రయాణికులు అద్దాలు పగులగొట్టుకొని బయటికి దూకారు. తర్వాత బస్సు పూర్తిగా దగ్ధమైంది. నల్గొండలోని చిట్యాల వద్ద బస్సు దగ్ధమైన ఘటనలో డ్రైవర్ అప్రమత్తతే 29 మంది ప్రయాణికులను రక్షించింది. ప్రైవేట్ ట్రావెల్ బస్సులో మంటలు చెలరేగగా సకాలంలో స్పందించి ప్రయాణికులను అప్రమత్తం చేశారు. వెంటనే వారు బస్సు నుంచి దూకడంతో ప్రాణాలతో బయటపడ్డారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు.

# గంజాయి నిర్మూలనకు గళమెత్తిన జగద్గిరిగుట్ట వాసులు

కుత్బుల్లాపూర్ నవంబర్ 11(వాయిస్ టుడే) గంజాయిలేని సమాజం నిర్మిద్దామని జగద్గిరిగుట్ట కార్యాలయంలో జరిగిన సమావేశంలో జగదీగుట్ట అన్ని బస్తిల గంజాయిలేని సమాజం నిర్మిద్దామని జగద్గిరిగుట్ట కార్యాలయంలో జరిగిన సమావేశంలో జగదీగుట్ట అన్ని బస్తిల కమిటీల నాయకులు, రాజకీయ పార్టీల నాయకులు హాజరై గంజాయి కి వ్యతిరేకంగా కలిసి పోరాటం చేద్దామని పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా అన్ని రాజకీయ పార్టీల నాయకులు, బస్తి కమిటీల నాయకులు ముక్తకంఠంతో జగద్గిరిగుట్ట పరిసర ప్రాంతాల్లో గంజాయి నిర్మూలన కోసం కలిసి పనిచేద్దామని, జగద్గిరిగుట్టలో గంజాయి అమ్మలనుకునే వారికి, సేవించాలనుకునే వారికి జగద్గిరిగుట్టలో కిరాయిలకు ఇవ్వద్దని, ఒకసారి గంజాయి కేసులో పట్టుబడితే జగద్గిరిగుట్ట నుండి బహిష్కరించాలని, అన్ని బస్తీలలో గంజాయి వ్యతిరేక కమిటీలను ఏర్పాటు చేసి బస్తీ ప్రజలను చైతన్యవంతం చేయాలని నేడు జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది. అదేవిధంగా అన్ని రాజకీయ పార్టీలు బస్తీ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 14న బాలల దినోత్సవం సందర్భంగా జగద్గిరిగుట్టలో మానవహారాన్ని వేలాది మందితో ఏర్పాటు చేయాలని ఇది ఆరంభం మాత్రమేనని రానున్న రోజుల్లో గంజాయి రహిత సమాజం నిర్మించడం కోసం ప్రజలంతా ఏకం కావాలని గంజాయి వ్యతిరేక కమిటీ నిర్ణయించడం జరిగింది. ఈ సమావేశంలో నాయకులను ప్రవీణ్ ఆహ్వానించగా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ అధ్యక్షతన సీనియర్ నాయకుడు యేసు రత్నంమండల కార్యదర్శి స్వామి, సహాయ కార్యదర్శిలు హరినాథ్, రాములు కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు గణేష్, యువజన నాయకులు సాయి పంతుల, పవన్ రెడ్డి, జనసేన సతీష్, బిజెపిహనుమంతు చారి, రాజు యాదవ్, ప్రజానాట్యమండలి బాబు,ఏఐటీయూసీ శ్రీనివాస్, దుర్గయ్య, సదానంద, శ్రీనివాస్ నగర్ ఖయ్యూం,సీనియర్ జర్నలిస్ట్ తొండ వెంకట్, లెనిన్ నగర్ సదానందం, వనం రాజు, జీవి శ్రీనివాస్,రవీందర్ గౌడ్, మైసమ్మ నగర్ బసప్ప, రవి, రవీందర్ రెడ్డి బ్రహ్మానంద చారి,కృష్ణ గుడ్ మార్నింగ్ మురళి, సూరారం కాలనీ అధ్యక్షుడు సందీప్, అసిస్టెంట్ ప్రొఫెసర్ త్రివేణి, విశ్వబ్రాహ్మణ సంఘం మనోహర్ చారి, దిన బందు కాలనీ ప్రవీణ్, అంజయ్య నగర్ వెంకటేష్, హెల్పింగ్ హాట్స్ హెల్పింగ్ హార్ట్స్ విజయ్, రాజు ఇమామ్ నరసింహ సామిల్ నరసింహారెడ్డి శ్రీనివాస్ సుంకిరెడ్డి అన్ని బస్తీల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## కార్మికులకు ఒక ఆపద్బాంధవుడుగ ఉంటూ నిత్యం కార్మికులకు న్యాయం చేస్తున్న బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి

కుత్బుల్లాపూర్ నవంబర్ 11(వాయిస్ టుడే): సనత్ నగర్ ఇండస్టీ ఏరియాలో " విద్యా బిలియన్ ఎల్.ఎల్.పి ఇండస్ట్రియల్ ఎస్టేట్" హైదరాబాద్ కంపెనీ లో సాయిరాం అనే కార్మికుడు గత కొన్ని సంవత్సరాల నుంచి కంపెనీ లో పనిచేసేవారు,కంపెనీ యజమాన్యం ఎం కారణం లేకుండా వెంకట సాయి రామ్ నీ కావాలని కంపెనీలో నుంచి తీసివేయడం జరిగింది... వెంకట సాయి రామ్ అనే కార్మికుడు కి 15 రోజుల వేతనం, అలాగే ఒక్క నెల నోటీస్ పేమెంట్ మొత్తం 58,000/- వేల రూపాయలు రావాల్సి ఉండగా అవి ఇవ్వకపోవడంతో పలుమార్లు కంపెనీ యాజమాన్యం నీ ఎన్నిసార్లు అడిగినా వెంకట సాయిరాం పట్ల నిర్లక్ష్యం వహిస్తూ తనను ఏదో రకంగా కంపెనీ యజమాన్యం పట్టించుకోవడం లేదు అని తెలుసుకొని అడిగి అడిగి విసుగు చెందిన కార్మికుడు వెంకట సాయి రామ్ కి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే కార్మికులకు న్యాయం చేస్తారని తోటి కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి ఆవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించాడు...వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన "విద్య బిలియన్ ఎల్ ఎల్ పి ఇండస్ట్రియల్ ఎస్టేట్" కంపెనీ వద్దకు బయలుదేరి యజమాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికుడికి రావలసిన 15 రోజుల వేత్తనం, అలాగే ఒక్క నెల నోటీస్ పేమెంట్ మొత్తం కలిపి 58,000/- వేల రూపాయలు ఇప్పించడం జరిగింది... కార్మికుడు వెంకట సాయి రామ్ మాట్లాడుతూ నాకు మా కుటుంబానికి న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, పాల్గొన్నారు.

## మాదిగ మహాకవికి ఘన నివాళి



నాచారం (వాయిస్ టుడే):మహాకవి అందెశ్రీ అస్తమించడం తెలంగాణ సమాజానికి తీరని లోటు ఆయన మరణ వార్త విన్న తెలంగాణ ప్రజలు గోల్లున ఏడ్చారు.జయ జయహే తెలంగాణ రాష్ట్ర గీతాన్ని రాసి పాడి ముక్కోటి తెలంగాణను ఒకటి చేసిన మహా గాయకుడు అందెశ్రీ మాయమైపోతున్న మనిషిని మనిషిగా మనగాలని గుర్తుచేసిన మహాకవి అందెశ్రీ.పకృతి ప్రేమికుండు, సాదానీ దాగా తిరుగుతూనే పెద్దగా చదువుకోకపోయినా సమాజాన్ని చదివినోడు అందెశ్రీ భవిష్యత్తు తరాలకు ముందు చూపు భౌతికంగా దూరమైన మాట, పాట తెలంగాణలో పైలంగానే ఉంటది. అందెశ్రీ భౌతికాయానికి శ్రద్ధాంజలి ఘటించి జోహార్లు అర్పిస్తూ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్-%మీాఖీ% మాజీ జాతీయ అధ్యక్షులు డా. రుద్రవరం లింగస్వామి మాదిగ గారు మరియు బీజేపీ నాయకులు వంశీ తిలక్ గారు అడ్వకేట్ మల్లికార్జున్ గారు అరుణ్ పాల్గొన్నారు.



## తెలంగాణ బాలోత్సవంలో బోడుప్పల్ విద్యార్థినీల ప్రతిభ

### బోడుప్పల్ త్రైలోక్య సహృదయ అకాడమీ విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులు.

బోడుప్పల్, వాయిస్ టుడే న్యూస్, నవంబర్ 11 : తెలంగాణ బాలోత్సవం నిర్వహించిన శాస్త్రీయ నృత్యాలలో సీనియర్ విభాగంలో బోడుప్పల్ త్రైలోక్య సహృదయ అకాడమీ కి చెందిన అఖిల ప్రథమ బహుమతి, పూజ ద్వితీయ బహుమతులను గెలుచుకున్నారు.బోడుప్పల్ జెడ్పీఎస్ఎస్ స్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినిలు అఖిల, పూజ, త్రైలోక్య సహృదయ అకాడమీలో శిక్షణ తీసుకుంటూ తెలంగాణ బాలోత్సవం లో పాల్గొని బహుమతులు గెలుపొందారు. గురువు ఇందిరా పరాశరం మాట్లాడుతూ...త్రైలోక్య సహృదయ ఫౌండేషన్ లో అఖిల, పూజ అనే విద్యార్థునీ లకు గత నాలుగు సంవత్సరాలుగా ఉచితంగా నాట్యంలో శిక్షణ ఇస్తున్నామని, వారికి సంబంధించిన ఖర్చులు ఉచితంగా త్రైలోక్య సహృదయ ఫౌండేషన్ భరిస్తుందని గురువు ఇందిరా పరాశరం అన్నారు.తల్లిదండ్రులు పేదవారైనప్పటికీ అఖిల అనే విద్యార్థిని ప్రభుత్వం స్కూల్లో చదువుతూ త్రైలోక్య సహృదయాలో ఉచితంగా శిక్షణ తీసుకుంటూ తెలంగాణ బాలోత్సవంలో మొదటి బహుమతి గెలుపొందడం చాలా ఆనందంగా ఉందని నాట్య గురువు ఇందిరా పరాశరం అన్నారు. అఖిల మరియు పూజ ప్రతిభ కనబరిచి బహుమతులు అందుకున్నందుకు బోడుప్పల్లో కుటుంబ సభ్యులతో పలువురు వారిని ప్రశంసించారు.




# లబ్ధిదారులకు మూడు లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కెకెఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్

కుత్బుల్లాపూర్ నవంబర్ 11(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో లికెకెఎం ట్రస్ట్ చైర్మన్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన కొండా సుజాత, ఎరగాంధండ్ల వంశీ, రెడ్డి సత్యనారాయణ, నీరుడు ఓంప్రకాష్, మర్గం శంకర్, కొట్టె సులోచన గతంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం సహాయానిధి కింద దరఖాస్తు చేసుకున్నారు. వారికి తన నివాసం వద్ద మూడు లక్షల రూపాయల సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణి చేశారు..



ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో అలాగే మంత్రి దుద్ధిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక కృషితో నియోజకవర్గంలో ప్రజాపాలన ద్వారా బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలుస్తున్నారని కొనియాడారు..

ప్రజాపాలనలో పేద,మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో పాటు వైద్యానికి అయినా ఖర్చులు సిఎంఆర్ఆఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో దూలపల్లి మాజీ కౌన్సిలర్ బైరి శివకుమార్ గౌడ్, చౌద శ్రీనివాస్, నాగిళ్ల శ్రీనివాస్, బాలప్ప, యాం సాగర్, ఉలిపి శ్యామ్, అరుణ్ కుమార్, రఘు గౌడ్, సంపత్, కృష్ణ, కృష్ణమ నాయుడు, కృష్ణారెడ్డి, మరియు లబ్దిదారులు, నియోజకవర్గం ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు..




## లాలాపేటలో డా. అందెశ్రీ విగ్రహం ఏర్పాటు చేయాలి

### స్వేరోస్ నగర కార్యదర్శి కుమార్ షాను, బొట్ల నరేష్

నాచారం (వాయిస్ టుడే): ప్రజాకవి డాక్టర్ అందెశ్రీ పేరును లాలాపేటలో చిరస్థాయిగా ఉండేలా ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేయాలనీ స్వేరోస్ నగర కార్యదర్శి కుమార్ షాను, బొట్ల నరేష్ కోరారు. ఈ సందర్భంగా మంగళవారం లాలాపేటలో అందెశ్రీ పార్థీవ దేహానికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1984లో నగరానికి వలస వచ్చి లాలాపేటలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్నారు. దాదాపు 30 ఏళ్లుగా లాలాపేట వాసిగా ఎంతో సుపరితమైన వ్యక్తిగా ఉన్నారు. ఈ ప్రాంతం నుంచి ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా సాగిన ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో జయ జయహే తెలంగాణ గీతంతో ఉద్యమాన్ని ఉగ్రూతలూగించారనీ పేర్కొన్నారు. నాటి తెలంగాణ ఉద్యమగీతం నేడు తెలంగాణ రాష్ట్ర అధికారిక గీతంగా సీఎం రేవంత్రెడ్డి ప్రకటించారని గుర్తు చేశారు. లాలాపేటకు చెందిన వ్యక్తి అందెశ్రీగా రాష్ట్ర గీతాన్ని అందించిన ఇంత గొప్ప కవిగా, రచయితగా పేరు తెచ్చుకున్నారు. కావునా లాలాపేట ప్రాంత ప్రజలు రాబోయే తరాలు అందెశ్రీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. చరిత్రను తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అందుకు అనుగుణంగా డా అందెశ్రీ పేరును ఈ ప్రాంతంలో తార్నాక, లాలాపేట ఫ్లైఓర్కు గాని, ఇండోర్ స్టేడియానికగాని పేరు పెట్టడానికి అధికారులు పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, మహేశ్ తదితరులున్నారు.



## బౌరంపేట్ ప్యాక్స్ డైరెక్టర్ అర్కల జీతయ్య ముదిరాజ్ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన శంభీపూర్ క్రిష్ణ

కుత్బుల్లాపూర్ నవంబర్ 11(వాయిస్ టుడే): 26వ వార్డు ప్రెసిడెంట్, బౌరంపేట్ ప్యాక్స్ డైరెక్టర్ అర్కల జీతయ్య ముదిరాజ్ పుట్టినరోజు సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ శంభీపూర్ లోని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మునిసిపల్ జనరల్ సెక్రటరీ కొల్తూర్ మల్లేష్ ముదిరాజ్, నాయకులు శ్రీశైలం యాదవ్, మల్లేష్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్‌లో వ్యభిచార గృహంపై దాడులు

### ఐదుగురు విదేశీయుల అరెస్టు..



శేరిలింగంపల్లి, నవంబర్ 11(వాయిస్ టుడే): విద్యాభ్యాసం కోసం నగరానికి వచ్చి వ్యభిచారం నిర్వహిస్తున్న ఐదుగురు సభ్యుల విదేశీ ముఠాను అరెస్ట్ చేసిన సంఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ శివప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని న్యూ హఫీజ్ పెట్ సుభాష్ చంద్రబోస్ నగర్ కాలనీలో ఓ ఇంట్లో గుట్టు చప్పుడు కాకుండా వ్యభిచారం నిర్వహిస్తున్నారని పక్కా సమాచారం తో ఎస్ఓటి, మియాపూర్ పోలీసులు కలిసి సోమవారం రాత్రి దాడులు నిర్వహించారు. అక్కడ తనిఖీ చేయగా విదేశీయులతో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. లైబేరియా దేశం లోని మొన్రోవియా సిటీ కి చెందిన డేరియస్ (28) 2021 సంవత్సరంలో విద్యాభ్యాసం నిమిత్తం భారతదేశానికి వచ్చి సుభాష్ చంద్రబోస్ నగర్ లో ఉంటూ ఓ కళాశాలలో చదువుకుంటున్నాడు. ప్రస్తుతం ఆన్లైన్లో విద్యను అభ్యసిస్తున్నాడు. ఇతనితోపాటు కెన్య దేశానికి చెందిన 2 మహిళలు ఉగాండా దేశానికి చెందిన 2 మహిళలతో కలిసి వ్యభిచారం చేయిస్తున్నట్లు గుర్తించారు. డేరియస్ తో పాటు నలుగురు విదేశీ మహిళలను అరెస్టు చేసి మియాపూర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. వారి వద్ద నుండి 4 వేల రూపాయల నగదు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు. నలుగురు మహిళలను రెస్క్యూ హెూం కు తరలించగా డేరియస్ ను రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ముఠాకు ఇంకా ఎవరితోనైనా సంబంధాలు ఉన్నాయా అనే కోణంలో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## దేశ తొలి విద్యా శాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి ఘణం

### యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఎండి.అవైస్ ఉర్ రహమాన్ చిస్తీ

(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. ఇండియన్ క్రానికల్.. నవంబర్ 11):- జిల్లా కేంద్ర గ్రంథాలయం భువనగిరి నందు స్వాతంత్ర్య సమరయోధుడు, దేశ తొలి విద్యా శాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఎండి.అవైస్ ఉర్ రహమాన్ చిస్తీ ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించినారు. అబుల్ కలామ్ జయంతి రోజున జాతీయ విద్యా దినోత్సవం, మైనారిటీ సంక్షేమ దినోత్సవం నిర్వహించడం హర్షణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి యం. సుధీర్, పట్టణ పుర ప్రముఖులు.,జిల్లా గ్రంథాలయ సిబ్బంది పాఠకులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్ పట్ల ప్రతిఒక్కరు అప్రమత్తంగా ఉండాలి

**రాంనగర్ యూనియన్ బ్యాంక్ మేనేజర్ మినాతి భోయ్**

**ఘనంగా యూనియన్ బ్యాంక్ 107వ ఫౌండేషన్ డే వేడుకలు**



సికింద్రాబాద్, నవంబర్ 11 (వాయిస్ టుడే ప్రతినిధి): సైబర్ క్రైమ్ పట్ల ప్రతిఒక్కరు, ముఖ్యంగా వృద్ధులు మహిళలు అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి ఓటీపీలకు స్పందించద్దని, ఇతరులతో పంచుకోవద్దని రాంనగర్ యూనియన్ బ్యాంక్ మేనేజర్ మినాతి భోయ్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం రాంనగర్ బ్రాంచ్ లో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 107వ ఫౌండేషన్ వేడుకలు రాంనగర్ లోని యూనియన్ బ్యాంక్ లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బ్యాంకులో మేనేజర్ బ్యాంకు ఉద్యోగులు సిబ్బంది సమక్షంలో కస్టమర్ల తో కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ యూనియన్ బ్యాంకు కస్టమర్లకు మరింత మెరుగైన సేవలందించేందుకు ముందుంటామని తెలిపారు. రానున్న రోజుల్లో వినియోగదారులకు సులభతరంగా బ్యాంకు సేవలు అందుతాయని చెప్పారు. పెరుగుతున్న టెక్నాలజీకి తగ్గట్టుగా బ్యాంకు లావాదేవీల్లో జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఉద్యోగులు కోటేశ్వర్ రావు, గురుశంకర్, గంగారత్నం సిబ్బంది లింగమ్మ,ఇంతియాజ్ బ్యాంకు వినియోగదారులు భారీగా పాల్గొన్నారు.




## మహాసభలను విజయవంతం చేసిన వారికి కృతజ్ఞతలు

**తెలంగాణ రాష్ట్ర పౌర హక్కుల సంఘం**

**పౌర హక్కుల సంఘం రాష్ట్ర కార్యవర్గం ఎన్నిక**

సికింద్రాబాద్, నవంబర్ 11 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర పౌర హక్కుల సంఘం మూడవ రాష్ట్ర మహాసభలను నవంబర్ 8, 9 తేదీలలో విజయవంతంగా ముగిశాయనీ, ఈ మేరకు మంగళవారం బాగ్లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర పౌరాకుల సంఘం ఆధ్వర్యంలో కృతజ్ఞతా సభ ఏర్పాటు చేశారు. ప్రధాన కార్యదర్శి నారాయణ రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సభకు పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ హాజరై మాట్లాడారు. ముందుగా జరిగిన మహాసభలను విజయవంతం చేసినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. మొదటి రోజు బహిరంగ సభలో పలువురు వక్తలు సభను ఉద్దేశించి ప్రసంగించారని, రెండవ రోజు విస్తృత స్థాయి సర్వసభ్య సమావేశం జరిగిందని, ఈ సమావేశంలో మూడు సంవత్సరాల కార్యదర్శి నివేదిక పై చర్చ, నివేదికను మహాసభ ఆమోదించడం జరిగిందని తెలిపారు. అనంతరం రానున్న రెండు సంవత్సరాలకుగాను పౌర హక్కుల సంఘం రాష్ట్ర కార్యవర్గం ప్రధాన బాధ్యులను ఎన్నుకోవడం జరిగిందన్నారు. జరిగిన సర్వసభ్య సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ కి అధ్యక్షుడి గా ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ఉపాధ్యక్షులు కే రవి అడ్వకేట్, ప్రొఫెసర్ గుంటి రవి, ప్రధాన కార్యదర్శి ఎన్.నారాయణరావు, సంయుక్త కార్యదర్శి మదన కుమారస్వామి, తిరుమలయ్య, రమేష్ చందర్, అల్లోట్ రవీందర్, జక్కా బాలయ్య లను, కోశాధికారిగా విప్లవ కుమార్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. సభలో చివరగా ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలని, ఆ గ్రామాల చుట్టూ ఉన్నటువంటి 700 పోలీస్ క్యాంపులను వెంటనే ఎత్తివేయాలని, ఆదివాసీలపై, ప్రజలపై పోలీసుమూకుమ్మడి దాడిని వెంటనే ఆపేయాలనీ పిసా చట్టాన్ని అమలు చేయాలని, ఉపా చట్టాన్ని రద్దు చేయాలని, పౌర, ప్రజాస్వామ్య హక్కులను కాపాడాలని బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలని తీర్మానాలు చేసి సభ ముగించారు.



## జర్నలిస్టుల రైల్వే పాసులు పునరుద్ధరించాలి

**ఎంపీ.అరవింద్ ను విజ్ఞప్తి చేసిన టీయూడబ్ల్యూజే నేతలు**

జగిత్యాల: జర్నలిస్టుల రైల్వే పాసులను పునరుద్ధరించాలని కోరుతూ టియుడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కు వినతి పత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు. మంగళవారం జగిత్యాల కలెక్టరేట్లో నిర్వహించిన దిశ సమావేశం లో పాల్గొనేందుకు వచ్చిన ఎంపీ అరవింద్ ను కలిసిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చీటి శ్రీనివాసరావు, బెజ్జంకి సంపూర్ణ చారి లు ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య అనుసంధానంగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తున్న జర్నలిస్టులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని సౌకర్యాలు కల్పించాయన్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీలో రాయితీతో కూడిన ప్రయాణానికి జర్నలిస్టులకు బస్సు పాసులు అందజేస్తుందన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం కూడా జర్నలిస్టులకు రాయితీతో కూడిన రైల్వే పాసులను అందజేసేదని వాటిని గత 3 సంవత్సరాల క్రితం రద్దు చేశారన్నారు. వివిధ కారణాలతో రద్దుచేసిన జర్నలిస్టు రైల్వే పాసులను పునరుద్ధరించేందుకు కృషి చేయాలని ఎంపీ ని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎంపీ అరవింద్ రైల్వే పాసుల పునరుద్ధరణ విషయం రైల్వే మంత్రి, రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఎంపీ ని కలిసిన వారిలో జర్నలిస్టు యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, హైదర్ అలీ, కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్, సీనియర్ జర్నలిస్టులు రాజేందర్ రెడ్డి, ఆనంద్, వంశీకృష్ణ, చింత లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.





# జూబ్లీహిల్స్ ఎన్నికల్లో అధికార దుర్వినియోగం

**బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆగ్రహం**

జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తెగదెంపులు సృష్టించిందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు లివద్దిరాజు రవిచంద్రలి తీవ్రంగా విమర్శించారు. పోలింగ్ ప్రారంభమైన కొద్దిసేపటికే కాంగ్రెస్‌కు చెందిన లిగుండాలు, రౌడీలు దౌర్జన్యాలకులి దిగారని, ఎన్నికల కమిషన్ పూర్తిగా లివైఫల్యం చెందిందనిలి ఆయన ఆరోపించారు.

“అధికార కాంగ్రెస్ పార్టీ లిదొంగ ఓట్లు వేయించుకునేందుకు ప్రయత్నిస్తోందనిలి ఎన్నో సార్లు ఫిర్యాదులు చేసినా కూడా ఎన్నికల సంఘం నుండి ఎటువంటి చర్యలు తీసుకోలేదు,” అని ఎంపీ రవిచంద్ర తెలిపారు. ఢిల్లీలో బీఆర్ఎస్ ఎంపీలు ఎన్నికల సంఘానికి, అలాగే హైదరాబాద్‌లో సిఈవో సుదర్శన్ రెడ్డికి లికేటీఆర్, హరీష్ రావు తదితరులు 20కి పైగా ఆధారాలతోలి ఫిర్యాదులు చేసినప్పటికీ స్పందన రాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. యూసుఫ్‌గూడలోని ఫంక్షన్ హాళ్లల్లో దొంగ ఓటర్లు మోహరించి ఉన్నారనే సమాచారం తెలుసుకొని, బీఆర్ఎస్ అభ్యర్థి సునీత, తాను, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి తదితరులు అక్కడికి వెళ్తే లికాంగ్రెస్ రౌడీ మూకలు దాడి చేశాయిలి అని వివరించారు.

పోలింగ్ స్టేషన్ల వద్ద కూడా అధికార పార్టీ కార్యకర్తలు అరాచకాలు సృష్టిస్తుండగా, లిపోలీసులు వారిని అడ్డుకోకుండా వత్తాసు పలికారనిలి ఎంపీ రవిచంద్ర ఆరోపించారు. పోలింగ్ స్టేషన్ పక్కనే కాంగ్రెస్ ఎన్నికల కార్యాలయం ఏర్పాటు చేయడం చట్టవిరుద్ధమని ఫిర్యాదు చేసినా కూడా ఎన్నికల సంఘం నుంచి ఎటువంటి చర్యలు లేవని ఆయన విమర్శించారు. “రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయ్యింది. ఎన్నికలను సజావుగా నిర్వహించడంలో ఎన్నికల సంఘం పూర్తిగా విఫలమైంది,” అని ఎంపీ రవిచంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. లిడీజీపీ శివధర్ రెడ్డి, లిలిసిఈవో సుదర్శన్ రెడ్డిలి వైఖరిపై కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి లిచట్టపరమైన చర్యలులి కోరనున్నట్లు తెలిపారు.

# బీసీ రిజర్వేషన్ల కోసం రాజ్యాంగ సవరణ జరగాలి

**అన్ని పార్టీలు ఏకాభిప్రాయానికి రావాలి**

**ఆర్.కృష్ణన్నఢిల్లీలో తలపెట్టిన జాతీయ ఓబీసీ సెమినార్‌ను విజయవంతం చేయాలి**

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎత్తారి బీంరాజ్**



హైదరాబాద్, నవంబర్ 11: బీసీలకు అన్ని రంగాల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించేందుకు రాజ్యంగ సవరణ చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎత్తారి భీంరాజ్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఢిల్లీలో తలపెట్టి వచ్చేనెల డిసెంబర్ 10న జరిగే ఓబీసీ సెమినార్ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బీసీల సమస్య పరిష్కారానికి అన్ని రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయానికి రావాలని విజ్ఞప్తి చేశారు. రిజర్వేషన్ల సమస్యకు ప్రతిసారి వ్యతిరేక తీర్పులు వస్తున్నాయి. దీనికి రాజ్యాంగ బద్దత కల్పించడమే శాశ్వత పరిష్కారమన్నారు. స్థానిక సంస్థల రిజర్వేషన్లు విషయంలో మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో కూడా బీసీలకు వ్యతిరేకంగా తీర్పులు వచ్చాయి. కానీ ఆ రాష్ట్రాలలో బీసీలు తిరగబడలేదు. కానీ మన రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల రక్షణ కోసం రాష్ట్ర బంద్ జరపడం గర్వించదగిందని అన్నారు. ఇది మన రాష్ట్రంలోని బీసీల చైతన్యానికి ప్రతీక అన్నారు . ఇప్పుడు స్థానిక సంస్థలలో బీసీలకు ఇచ్చిన రిజర్వేషన్లకు రాజ్యాంగబద్ధ, చట్టబద్ధత, న్యాయబద్ధత ఉంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243-డి-6 ప్రకారం రిజర్వేషన్లు నిర్ణయించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. అలాగే అసెంబ్లీలో బీసీ బిల్లు చట్టం చేశారు. జనాభా లెక్కలు తీసి న్యాయ బద్దం చేశారు. గతంలో సుప్రీంకోర్టు అనేకసార్లు తీర్పులలో జనాభా లెక్కలు ఉంటే దాని ప్రకారం రిజర్వేషన్లు పెంచవచ్చని తీర్పు చెప్పారు. అన్ని కోణాలలో పెంపుదలకు మద్దతు ఉంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243-డి6 ప్రకారం స్థానిక సంస్థలోని బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగ అధికారం ఇచ్చింది కావున అసెంబ్లీ చట్టం చేశారు జీవో తీసి వెంటనే ఎన్నికలు జరపవచ్చు ఏమైనా న్యాయపరమైన సమస్యలు వస్తే సుప్రీంకోర్టుకు ఏ కోర్టుకు ఎవరైనా వెళ్లిన బీసీల, కేసులు గెలిచే అవకాశం ఉంది ఎందుకంటే జనాభా లెక్కలు ఉన్నవి అసెంబ్లీ చట్టం చేశారు అలాగే సుప్రీంకోర్టు అగ్ర కులకు 10శాత్తం రిజర్వేషన్లు పెట్టినప్పుడు కేసులో 50% సీలింగ్ ఎత్తివేసింది. పైగా ఇందిరా సహానీ కేసులో ఎంపరికల్ డాటా ఉంటే 50% సీలింగ్ ను అధిగమించవచ్చునని సుప్రీం కోర్టు అభిప్రాయం కూడా ఉన్నది. ఇప్పుడు అన్ని కోణాల్లో చూస్తే కేసు గెలిచే అవకాశం ఉంది. చట్ట ప్రకారము, న్యాయప్రకారము రాజ్యాంగపరమైన అవరోధాలు లేవు కావున సుప్రీంకోర్టులో కేసు గెలుస్తుంది. ఎందుకంటే రిజర్వేషన్లు పెంచడానికి న్యాయపరమైన - చట్టపరమైన రాజ్యాంగపరమైన అవరోధాలు ఏమీ లేవు కేసు బలంగాయుంది. రిజర్వేషన్లు పెంచడానికి కులాల వారీగా లెక్కలు తీశారు. అసెంబ్లీలో చట్టం చేశారన్నారు. కులగణన చేపట్టాలని ప్రధానమంత్రి మోడీ అంగీకరించడం దైర్య %-% సహసాలలో కూడుకున్న అంశం. కులగణన వివరాలు వచ్చిన తర్వాత అన్ని రంగాలలో బీసీలకు విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాల్లో వాటా ఇవ్వడానికి సిద్ధపడే ఈ నిర్ణయం తీసుకున్నారన్నారు. బీసీలకు ఏమైనా జరగాలంటే మోడీ ద్వారానే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్. రవి,బి. వెంకటయ్య,పి. స్వామి, ఎన్. లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్టీయుహెచ్‌లో మంద రంజిత్ కుమార్‌కి డాక్టరేట్ డిగ్రీ ప్రదానం

**- డాక్టరేట్ అందుకున్న మంద రంజిత్‌కు శుభాకాంక్షలు తెలిపిన యాకన్న**

**కృషికి ప్రతీకగా మరో మైలురాయి**



కూకట్‌పల్లి, నవంబర్ 11(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్రంలోని అగ్ర సాంకేతిక విద్యాసంస్థ జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ,హైదరాబాద్ ( జేఎన్టీయూహెచ్) నుండి ఎనర్జీ సిస్టమ్స్ విభాగంలో డాక్టరేట్ డిగ్రీను మంద రంజిత్ కుమార్ 2025 నవంబర్ 11న పొందడం గర్వకారణం.డిజైన్ అండ్ ఎనాలిసిస్ అఫ్ ఎస్పివి సిస్టంస్ ఫర్ హయ్యర్ ఎలక్ట్రికల్ ఔటపుట్ విత్ డిఫరెంట్ ఎంపీపీటీ టెక్నిక్యూస్ అనే అంశంపై ఆయన విలువైన పరిశోధన చేశారు.ఈ పరిశోధనను విశ్వవిద్యాలయ రెక్టర్ డా. కె.విజయ కుమార్ రెడ్డి మార్గదర్శకత్వంలో విజయవంతంగా పూర్తి చేశారు.మంద రంజిత్ కుమార్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని జూలురుపాడు మండలంలోని ప్రభుత్వ పాఠశాల (జడ్పీహెచ్ఎస్) లో ప్రాథమిక విద్యనభ్యసించి,10వ తరగతిలో మండలంలో రెండవ ర్యాంక్ సాధించారు.తరువాత కొత్తగూడెం నలందా జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్‌లో 1000 మార్కులకు 920 మార్కులు సాధించి, ఎంసెట్ ద్వారా పాల్వంచాలోని ఆడమ్స్ ఇంజనీరింగ్ కాలేజీలో ఈఈఈ (ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్) శాఖలో బి.టెక్ సీటు పొందారు.బి.టెక్ సమయంలోనే ఆల్ ఇండియా గేట్ పరీక్షలో అద్భుత ర్యాంక్ సాధించి,జేఎన్‌టీయూహెచ్ విశ్వవిద్యాలయంలో ఎం.టెక్ సీటు పొందారు.ఎం.టెక్‌ను జేఎన్‌టీయూహ్‌లో విజయవంతంగా పూర్తి చేసిన అనంతరం, మళ్లీ ఆల్ ఇండియా గేట్ ర్యాంక్ ఆధారంగా జేఎన్‌టీయూహ్‌లోనే పీహెచ్.డి ప్రవేశం పొందడం ఆయన విద్యా ప్రయాణంలో మరో గొప్ప ఘట్టంగా నిలిచింది.విద్యార్థి జీవితంలో ఆయన కేవలం విద్యార్థిగా మాత్రమే కాకుండా విద్యార్థి నాయకుడిగా ఎదిగి, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా నిలిచారు. విశ్వ విద్యాలయంలోని టీచింగ్,నాన్-టీచింగ్ సిబ్బంది, విద్యార్థుల సమస్యలపై నిరంతర పోరాటం చేస్తూ,జేఎన్‌టీయూహెచ్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడిగా విలువైన సేవలు అందించారు.తదుపరి,ఆయన జేఎన్‌టీయూహెచ్ జేఏసీ చైర్మన్ పదవికి కూడా నియమితులయ్యారు.విద్యార్థి ఉద్యమాలతో పాటు తన పరిశోధనలో కూడా పట్టుదలతో కొనసాగి, నేడు డాక్టరేట్ డిగ్రీ సాధించడం ఆయన కృషి, క్రమశిక్షణ, అంకితభావానికి ప్రతీక.అంతేకాకుండా మంద రంజిత్ కుమార్ ఒకే కమ్యూనిటీతో కాకుండా అన్ని కమ్యూనిటీలతోనూ మంచినడవడి,పరస్పర గౌరవభావం కొనసాగిస్తూ,తన పుట్టిన కమ్యూనిటీకి న్యాయం జరిగేలా అనేక పోరాటాలు చేశారు.సమాజంలోని అన్ని వర్గాలతో సమానమైన సంబంధాలు కొనసాగిస్తూ, ఐక్యత, సామాజిక సమానత్వం కోసం తనదైన రీతిలో కృషి చేస్తున్నారు.తన విద్యా ప్రయాణం మాత్రమే కాదు, సమాజం పట్ల కూడా ఆయనకు ఉన్న నిబద్ధత ప్రశంసనీయం.తన మాల కమ్యూనిటీ అభ్యున్నతి కోసం,రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించి, సమాజ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారు.జేఎన్‌టీయూహెచ్ జేఏసీ కమిటీ మాల మహానాడు రాష్ట్ర కమిటీ తరఫున మంద రంజిత్ కుమార్ కి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో ఇంకా మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నారు. మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య,రాష్ట్ర అధ్యక్షుడు బి.వెంకటేశ్వర్లు, ఎం.ఆర్.పి.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య శుభాకాంక్షలు తెలియజేశారు.జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం నుండి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ డిగ్రీ పొందిన మంద రంజిత్ కుమార్ కి కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎర్ర యాకన్న శుభాకాంక్షలు తెలిపారు.అలాగే కోశాధికారి పుట్టి నగేష్,జాయింట్ సెక్రెటరీ నాగుల అంజిబాబు నేత,సభ్యులు రామారావు, దేవేందర్ రెడ్డి, పంతం వెంకటేష్,రాజు,హేమంత్ కుమార్ తదితరులు పాల్గొని ఆయనకు అభినందనలు అందజేశారు.ఈ కార్యక్రమం విద్యా రంగంలో ఆయన సాధనను గుర్తించి, స్థానిక సంఘ సమితులు,ప్రముఖులు ఆయన కృషికి గౌరవం చూపిన సందర్భంగా నిలిచింది.

# రైతురత్న అవార్డులకు దరఖాస్తుల స్వీకరణ

## తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘము చైర్మన్ కృపాకర్ రెడ్డి

సికింద్రాబాద్, నవంబర్ 11 (వాయిస్ టుడే ప్రతినిధి): రైతు రత్న అవార్డులకు దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం చైర్మన్ కృపాకర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఏషియన్ పీజీపీఆర్ సొసైటీ ఫర్ సస్టైనబుల్ అగ్రికల్చర్, తెలంగాణ అగ్రికల్చరల్ ఆఫీసర్స్ అసోసియేషన్ సహకారంతో, "రైతు రత్న అవార్డులు" ప్రధానం చేయడానికి నిర్ణయించారనీ, దీనిని పురస్కరించుకొని రైతులను ఎంపిక చేయుటకుగాను తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘము తెలంగాణ జిల్లాలోని సంఘ ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. ఔత్సాహిక రైతు సోదరులు జిల్లాలోని తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘ ప్రతినిధిలను కాని సంభందిత మండల వ్యవసాయ అధికారులను గాని ధరకాస్తును పూర్తి చేసి సమర్పించాలన్నారు. లేదా పోస్టు ద్వారా ఇంటి. నెం. 1-4-298/4, వీధి నెం. 1, అశోక్ నగర్, హైదారాబాద్-500020 గాని Mail: tacahyd@gmail.com ద్వారా గాని తేది: 18-11-2025 లోగా అందజేయాలన్నారు.

ఇతర వివరములకై తెలంగాణ రాష్ట్ర విశ్రాంత వ్యవసాయ అధికారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు టి. రంగారెడ్డి (సెల్ నెం. 8886861188) లేదా తెలంగాణ వ్యవసాయ అధికారులు సంఘ చైర్మన్ బి. కృపాకర్ రెడ్డి (సెల్ నెం. 9505089799), సంఘం అధ్యక్షులు అనురాధ (సెల్ నెం. 8977756214 ), సంఘం కార్యదర్శి బి. కృపాకర్ రెడ్డి (సెల్ నెం. 8977751035) ప్రచార కార్యదర్శి ఆర్. మానస (సెల్ నెం. 9573475445) లను సంప్రదించాలన్నారు. రాష్ట్రస్థాయిలో తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం ప్రతినిధిలు, తెలంగాణ విశ్రాంత వ్యవసాయ అధికారుల సంఘ ప్రతినిధులు, వ్యవసాయ యూనివర్సిటి విశ్రాంత శాస్త్రవేతల సహకారంతో ధరకాస్తులను పరిశీలించి ఉత్తమ రైతులు ఎంపిక చేయడం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ పురస్కారాలు సుస్థిర, సమికృత, వినూతన వ్యవసాయ %ఉ% ఉద్యనా పంటల సాగు, సేంద్రీయ, వాతావరణ- స్నేహపూర్వక వ్యవసాయానికి విశిష్టమైన సేవలు అందించిన రైతులతో పాటు మహిళ రైతులను సత్కరించడం జరుగుతుందన్నారు.

తెలంగాణ అగ్రికల్చరల్ ఆఫీసర్స్ అసోసియేషన్ తమ స్వంత మదింపు ప్రమాణాల ఆధారంగా రైతులను ఎంపిక చేసి, తుది జాబితాను ఏషియన్ పీజీపీఆర్ సొసైటీరీ అందజేస్తుంది. మహా కిసాన్ మేళా 2025 సందర్భంగా తేది డిసెంబర్ 3-4, 2025, దాన్వా శాంతి వనం, హార్ట్ఫుల్ నెస్ సెంటర్, హైదరాబాద్ లో ప్రధానం చేయబడతాయనీ, ఈ ప్రతిష్టాత్మక రైతు రత్న అవార్డులు మట్టిసార వృద్ధి, సేంద్రీయ ఇన్పుట్లు, పీజీపీఆర్ సాంకేతికత, నీటి వినియోగ సమర్థత, పర్యావరణహిత ఆవిష్కరణలలో విశేష ప్రతిభ కనబరచిన రైతులను గౌరవిస్తాయి. వీరి కృషి భారతదేశ "అన్నదాతల" త్యాగస్ఫూర్తికి ప్రతీకగా నిలుస్తుంది. పచ్చని, ఆరోగ్యకరమైన, ఆత్మనిర్భర భారత దేశ నిర్మాణానికి ప్రేరణగా ఉంటుంది. ఈ కార్యక్రమానికి భారత ప్రభుత్వ, ఐసీఏఆర్ (ICAR), ఇక్రిసాట్ (ICRISAT), రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, తెలంగాణ వ్యవసాయ శాఖ అధికారులు, ఎన్ ఓలు, పరిశ్రమ ప్రముఖులు హాజరుకానున్నారన్నారు. "భారత వ్యవసాయ రంగంలోని నిజమైన వీరులను మన రైతులను గౌరవించడంలో ఈ భాగస్వామ్యం ఒక ముఖ్యమైన మైలురాయి. ఈ అవార్డుల ద్వారా సుస్థిర, బయో- అగ్రి ఆధారిత, రసాయన అవశేషాలు లేని వ్యవసాయ విధానాలను ప్రోత్సహించాలనుకుంటున్నారు. ఇవి 'ఆరోగ్యవంతమైన, మహత్తరమైన భారత దేశం' అనే మా దృష్టికి అనుగుణంగా ఉంటాయి అని తెలిపారు.



## జీడికంటి శ్రీ విరాచల శ్రీరాముని దర్శించుకున్న సుగుణవృద్యప్ప ఫౌండేషన్ సభ్యులు

హైద్రాబాద్ (వాయిస్ టుడే):జీడికంటి శ్రీ విరాచల శ్రీరాముని దర్శించుకున్న సుగుణవృద్యప్ప ఫౌండేషన్ నిర్వాహక బృందం.. శ్రీ సీతారామ స్వామి వారిని దర్శించుకుని గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని భక్తిశ్రద్ధలతో... అంతా మంచే జరగాలని ఆ దేవదేవుని వేడుకున్నారు. అనంతరం స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించిన సుగుణ, ఆండాళ్ అమ్మ,సుజాత, వారిని ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేసి స్వామివారి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు..

## కన్నుల పండుగగా జీడి కంటి సీతారాముల కల్యాణోత్సవం

### రూ. 8 లక్షల విరాళం ప్రకటించిన కడియం శ్రీహరి



హైద్రాబాద్ (వాయిస్ టుడే):శ్రీ వీరాచల జీడి కంటి సీతారాముల కళ్యాణం ఉత్సవ వేడుకలు కళ్యాణ మహోత్సవ వేడుకలు సోమవారం కన్నుల పండుగగా జరిగాయి. ఆలయ ధర్మకర్తలు ఏం శ్రీశైలం, ఆలయ పూజారి గట్టు శ్రీనివాసాచార్యులు, భార్గవ, మురళీధర్, శ్రీరంగం వారి బృందం చే అంగరంగ వైభవంగా శ్రీ సీతారామస్వామి వారి కళ్యాణ మహోత్సవం జరిపించారు. స్వామివారి కళ్యాణానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కళ్యాణాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ ఈ ప్రశస్తమైన ప్రాచీన ఆలయం అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. గత రెండు సంవత్సరాల కాలంలో కోటి రూపాయల వ్యయంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలియజేశారు. రానున్న రోజుల్లో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేలా తన వంతు గా రూ 8 లక్షల విరాళాన్ని ప్రకటించారు. భక్తులు సైతం ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు. వచ్చే శ్రీరామనవమి వరకు జనగామ పట్టణం నుండి జీడికల్ కు పక్కా రోడ్డు నిర్మాణం పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ వేడుకలకు చిలుకూరు గుట్ట చైర్మన్ శ్రీధర్ బాబు ఏసీపీ భీమ్ శర్మ డిసిపి రాజమహేంద్ర నాయక్ ఎమ్మార్పీ రవీందర్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఎస్సై శ్రావణ్ గౌడ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరి శివ,ఆలయ ధర్మకర్త లు పసునూరి ఉపేందర్,బి నరేష్, తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన అందెశ్రీ అంత్యక్రియలు

### అందెశ్రీ పాడే మోసిన రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి

ఘట్కేసర్, వాయిస్ టుడే న్యూస్, నవంబర్ 11 : తెలంగాణ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన ప్రజా కవి ప్రకృతి రచయిత్ర అందెశ్రీ కుటుంబాన్ని ఓదార్చిన రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి, ఘట్కేసర్ లోని ఎన్.ఎఫ్. సి. నగర్ లో ప్రభుత్వ అధికారిక లాంచనాలతో అంత్యక్రియలు ముగిశాయి. పోలీసులు మూడుసార్లు గాలిలోకి కాల్పులు జరిపి తర్వాత అంతిమ సంస్కారాలు నిర్వహించారు. అంతకుముందు లాలాపేట లోని ఆయన నివాసం నుంచి తార్నాక, ఉప్పల్ మీదుగా ఘట్కేసర్ వరకు అంతిమయాత్ర కోన సాగింది. ఈ యాత్రలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు జూపల్లి కృష్ణారావు,పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, బోడుప్పల్ మాజీ మేయర్ అజయ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు అంతిమయాత్రలో పాల్గొని అందెశ్రీకి ఘనంగా అశ్రునివాళులు అర్పించారు.






## ఉగ్రవాదాన్ని కూకటివేళ్ళతో అంతమొందించాలి

### ఢిల్లీ బాంబు పేలుడు ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర హెూం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలి

### ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి.....

### ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం....

సికింద్రాబాద్, నవంబర్ 11 (వాయిస్ టుడే ప్రతినిధి): ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో నిన్న జరిగిన కారు బాంబు పేలుడులో 13 మంది అమాయకులు మరణించడం బాధాకరమని, ఈ ఘటనకు పాల్పడిన ఉగ్రవాదులను అరెస్ట్ చేసి చట్ట ప్రకారం శిక్షించాలని, ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర హెూంమంత్రి అమిత్ షా తక్షణమే రాజీనామా చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ లోని వై జంక్షన్ కూడలి వద్ద ప్లకార్డులు చేతబూని, ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ ఢిల్లీలో శాంతిభద్రతలు కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ నియంత్రణలో ఉన్నాయని ప్రగల్భాలు పలికిన అమిత్ షా, ఇంతటి ఘోరం జరుగుతున్నా ఇంటెలిజెన్స్, రా, నేషనల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ నిఘా విభాగాలు నిద్రావస్థలో ఉండటం మోడీ ద్వంద్వ పాలనకు నిదర్శనమన్నారు. అమిత్ షా మన దేశంలో భద్రత కల్పించడంలో తన పాత్రను మరచిపోయి, ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్నారని ధ్వజమెత్తారు. బీహార్ ఎన్నికల ప్రచారంలో అమిత్ షా చాలా చురుగ్గా ఉన్నారని, ప్రచారం ముగిసిన తర్వాత కూడా బీహార్‌లో ఉండటం చూస్తే , ఇది రాజకీయ కోణంలో బీజేపీ నీచ శవ రాజకీయాలకు తెర లేపిందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. పెహల్‌గామ్ దాడి తర్వాత కూడా ఈ ప్రభుత్వం ఇంతకు ముందు చేసిన తప్పు నుంచి గుణపాఠాలు నేర్చుకోలేదన్నారు. ఇంటెలిజెన్స్ వైఫల్యాన్ని ఏఐవైఎఫ్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ ఉగ్రదాడిలో మరణించిన వారికి కోటి రూపాయలు, గాయపడిన వారికి 25 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు బిజ్జ శ్రీనివాసులు, శ్రీమాన్, రాష్ట్ర సమితి సభ్యులు అనిల్ కుమార్, శ్రావణ్, రమేష్, నర్సింహా, కిరణ్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## అందె శ్రీకి హైదరాబాద్ బుక్ ఫెయిర్ ఘన నివాలి



సికింద్రాబాద్, నవంబర్ 11 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రముఖ కవి అందెశ్రీ కి హైదరాబాద్ బుక్ ఫెయిర్ కమిటీ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ బుక్ ఫెయిర్ సెక్రెటరీ వాసు , వైస్ ప్రెసిడెంట్ శోభన్ , ట్రెజరర్ నారాయణరెడ్డి అలాగే కమిటీ సభ్యులు కృష్ణారెడ్డి లు మాట్లాడుతూ ప్రముఖ కవి, గేయ రచయిత, తెలంగాణ ఉద్యమ గాయకుడు అందెశ్రీ (64) కన్నుమూయడం బాధాకరమన్నారు. వరంగల్ జిల్లా మద్దూరు మండలం రేబర్తి గ్రామంలో 1961 జులై 18న జన్మించిన ఆయన చిన్నతనం నుంచే కష్టాలను అనుభవించారని, ఏ విధమైన సాహితీ నేపథ్యం లేకుండానే తనలోని అపారమైన ప్రతిభతో అగ్రశ్రేణి కవుల్లో ఒకరిగా ఎదిగారని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఆయన రాసిన పాటల్లో తెలంగాణ గ్రామీణ జీవితం, యాస, సంస్కృతి, ఉద్యమ స్ఫూర్తి ప్రస్ఫుటంగా కనిపిస్తాయన్నారు. అందెశ్రీ కేవలం కవిగానే కాక, తెలంగాణ సాంస్కృతిక, రాజకీయ చరిత్రలో చెరగని ముద్ర వేశారని కీర్తించారు. ఆయన తన పాటలతో, కవిత్వంతో తెలంగాణ ఉద్యమానికి నూతనోత్తేజాన్ని ఇచ్చారని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ గొంతుక, తెలంగాణ రాష్ట్ర గీత రచయిత ఎవరంటే అందెశ్రీ అని ప్రతి ఒక్కరికీ తెలిసేలా కీర్తిచాటుకున్నావారి మృతి భవిష్యత్తు తరానికి కూడా తీరని లోటు అని వారు పేర్కొన్నారు.



## అందెశ్రీకి ఓయూలో ఘన నివాళి

### కొవ్వొత్తులతో నివాళులు అర్పించిన విద్యార్థి నేతలు

సికింద్రాబాద్, నవంబర్ 11 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర గీతం సృష్టికర్త, ప్రముఖ కవి అందెశ్రీకి ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి సంఘాల నేతలు, విద్యార్థులు ఘనంగా నివాళులు అర్పించారు. రాత్రి ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో విద్యార్థులు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. జోహార్ అందెశ్రీ అంటూ నినాదాలు చేశారు. అనంతరం అందెశ్రీ చిత్రపటం వద్ద కొవ్వొత్తులు ఉంచి నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో అందెశ్రీ సాహిత్యం ముఖ్య భూమిక పోషించిందన్నారు. ఆయనకు ఉస్మానియా యూనివర్సిటీతో ఉన్న సంబంధాన్ని గుర్తు చేసుకొని ఆవేదన వ్యక్తం చేశారు. అందెశ్రీ ఖ్యాతి ఎల్లకాలం గుర్తుండేలా ప్రభుత్వం చొరవ చూపాలని, ఆయన కుటుంబానికి అండగా నిలవాలని వారు కోరారు.



# ఆర్ కృష్ణయ్య తలపెట్టిన ఓబిసి సెమినార్ను విజయవంతం చేయండి

### జనాభా ప్రకారం రిజర్వేషన్లకు రాజ్యాంగ సవరణ జరగాలి

### అన్ని పార్టీలు ఏకాభిప్రాయానికి రావాలి

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎత్తారి బీంరాజ్



సికింద్రాబాద్, నవంబర్ 11 (వాయిస్ టుడే ప్రతినిధి): జనాభా ప్రకారం విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లతో పాటు స్థానిక సంస్థల రిజర్వేషన్ల ను కల్పించే సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడానికి రాజ్యాంగ బద్దత కల్పించడమే శాశ్వత పరిష్కారమనీ అందుకోసం అన్ని రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయానికి రావాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎత్తారి బీంరాజ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు రాంనగర్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఢిల్లీ లో డిసెంబర్ 10న ఆర్ కృష్ణయ్య తలపెట్టిన ఓబిసి సెమినార్ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కులగణన చేపట్టాలని ప్రధానమంత్రి మోడీ అంగీకరించడం ధైర్య %-% సహసాలలో కూడుకున్న అంశం. కులగణన వివరాలు వచ్చిన తర్వాత అన్ని రంగాలలో బీసీలకు విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాల్లో వాటా ఇవ్వడానికి సిద్ధపడే ఈ నిర్ణయం తీసుకున్నారన్నారన్నారు. బీసీలకు ఏమైనా జరగాలంటే మోడీ ద్వారానే సాధ్యమన్నారు. కేంద్రంలోని %దీబీ% ప్రభుత్వం తొలిసారిగా జనగణనలో కులగణన చేపడుతుంది. ఇది దేశచరిత్రలో రికార్డు, 76 సంవత్సరాల చరిత్రలో ఈ పార్టీ కూడా కులగణన చేయలేదు. కులగణన తర్వాత బి.సి.లకు అన్ని రంగాలలో ముఖ్యంగా ఆర్థిక, రాజకీయ, సామజిక, విద్యా, ఉద్యోగ రంగాలలో జనాభా ప్రకారం వాటా లభిస్తుంది. అన్ని కోణాలలో కులగణన తర్వాత సమాజంలో విప్లవాత్మక మైన మార్పు వస్తుందన్నారు. ఈ సమావేశంలో కొన్ని ప్రతిపాదనలు చేశారు. ముఖ్యంగా పార్లమెంటులో బి.సి బిల్లు పెట్టి చట్ట సభలలో బి.సి లకు 50 శాతం రిజవేషన్లు కల్పించాలనీ, కేంద్రంలో బి.సి లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలనీ, బి.సి ల అభివృద్ధికి విద్యా అభివృద్ధికి ప్రత్యేక స్కీములను రూపొందించాలనీ, ప్రత్యకంగా కేంద్ర స్థాయి లో స్కాలర్ షిప్ లు, ఫీజుల రియంబర్స్ మెంట్, ఉపాధి రంగంలో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలనీ, బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలనీ, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ మాదిరిగా బి.సి లకు సామాజిక రక్షణ, భద్రత కల్పించడానికి "బి.సి యాక్టు"ను పార్లమెంట్ లో తీసుకరావాలన్నారు. రాష్ట్రంలో కేంద్రంలో విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లను బి.సి ల జనాభా ప్రకారం 27 శాతం నుండి 56 శాతం కు పెంచాలనీ ప్రతిపాదించారు. స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ల సాధనకై రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం ఉదృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 26న అన్ని జిల్లా, నియోజకవర్గ కేంద్రాలలో బీసీ సంఘాలు, కుల సంఘాలు ప్రజాసంఘాలతో సమావేశం జరిపి కార్యాచరణ రూపొందించాలని, అన్ని పట్టణాల, జిల్లాలల, మండలాల కేంద్రాల్లో నిరాహార దీక్షలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో. ఎమ్. రవి,బి. వెంకటయ్య,పి. స్వామి, ఎన్. లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగళం - మనసుగళం
హైదరాబాద్
బుధవారం, 12 నవంబరు 2025

# బస్వాపూర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం రూ. 500 కోట్ల నిధులు విడుదల చేసి భూ నిర్వాసి నిర్వాసితులకు నష్టపరిహారం ప్రభుత్వం వెంటనే చెల్లించాలి

**సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్. వీరయ్య**

**నిర్వాసితులకు నష్టపరిహారం పూర్తిస్థాయిలో చెల్లించాలి**

**బస్వాపూర్ ప్రాజెక్టు పనులను పూర్తి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిన్న చూపుతో ఉంది**

**సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్. వీరయ్య**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... (వాయిస్ టుడే ప్రతినిధి ):– నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రాజెక్టు ప్రతిపాదన పెట్టి బిఆర్ఎస్ ప్రభుత్వంలో పనులు ప్రారంభించి మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నేటికీ ప్రాజెక్టును పూర్తి చేయకపోవడం పాలకులు అలసత్వానికి నిదర్శనం అని ప్రాజెక్టును పూర్తి చేయడంలో గతంలో ఉన్న ఇప్పుడు ఉన్న పాలకులు పూర్తిస్థాయిలో విఫలమయ్యారని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య విమర్శించినారు. ఇప్పటికైనా బస్వాపూర్ రిజర్వాయర్ నిర్మాణం పూర్తి కొరకు వెంటనే రూ. 500 కోట్లు నిధులు విడుదల చేసి, నిర్వాసితులకు నష్టపరిహారం పూర్తిస్థాయిలో చెల్లించాలని ప్రభుత్వాన్ని వారు కోరినారు. మంగళవారం సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బస్వాపూర్ రిజర్వాయర్ ప్రాజెక్టు పనులను పరిశీలన, రిజర్వాయర్లో భూములు గ్రామాలు కోల్పోతున్న బస్వాపురం రైతులతో, లప్పనాయక్ తండా, తిమ్మాపురం, చౌక్లనాయక్ తండా నిర్వాసితులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించిన అనంతరం ప్రాజెక్టు పరిధిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వీరయ్య పాల్గొని మాట్లాడుతూ మొదటి నుంచి సిపిఎం పార్టీ రాష్ట్రంలో చిన్న చిన్న ప్రాజెక్టులు తక్కువ ఖర్చుతో పూర్తి చేయాలని గత బిఆర్ఎస్ ప్రభుత్వంకు పలుమార్లు చెప్పిన పట్టించుకోక అనేక ప్రాజెక్టులను అసంపూర్తిగాని వదిలేసి గద్దె దిగిందని, ప్రస్తుతం అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా చిన్న ప్రాజెక్టుల విషయంలో అదే దిశగా అడుగులు వేస్తుందని విమర్శించారు. కేవలం 500 కోట్ల రూపాయల కేటాయిస్తే బస్వాపురం ప్రాజెక్టు పూర్తయి వేలాది ఎకరాల సాగులోకి వస్తుందని దానితో రైతులకు వ్యవసాయ కూలీలకు వృత్తిదారులకు ఉపాధి దొరుకుతుందని తెలియజేశారు. ఈ ప్రాజెక్టు పూర్తిస్థాయి నిర్మాణం కోసం, నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం ఈ ప్రాంత ఎమ్మెల్యేలు, ఎంపీ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ఒక ప్రభుత్వం ప్రారంభించిన ప్రాజెక్టును మరొక ప్రభుత్వం పూర్తి చేయడంలో విముఖత వ్యక్తం చేస్తున్నాయి విమర్శించారు. బస్వాపురం ప్రాజెక్టు 2009 సంవత్సరంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేయగా, బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో 90% ప్రాజెక్టు నిర్మాణం పూర్తయ్యిందని అధికారులు చెబుతున్న ఎందుకు నిర్వాసితులకు పూర్తి నష్టపరిహారం, మరియు రైతులకు సాగునీరు అందించడం లేదని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బస్వాపురం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే మూసి నది కాలుష్యం నుండి ఈ ప్రాంతం కొంతవరకన్న ఉపశమనం లభిస్తుంది తెలిపారు. నిర్వాసిత గ్రామమైన చౌక్లానాయక్ తండకు సంబంధించి ఇంతవరకు ఒక్క రూపాయి కూడా నష్టపరిహారం ఇవ్వలేదని అన్నారు. సుమారు పదహారు సంవత్సరాల నుంచి ప్రాజెక్టు పనులు ప్రారంభమైన ఇంతవరకు ఎందుకు నిధులు కేటాయించలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గ్రామంలో భూ నిర్వాసితులు భూములు అమ్ముకోలేక, అప్పులు కట్టలేక తమ పిల్లల పెళ్ళిలు చేయలేక ఇబ్బందులు పడుతున్నారని మా క్షేత్రస్థాయి పరిశీలనలో తేలింది అని అన్నారు. ప్రభుత్వ భూమి మార్కెట్ రేటు వేరు రిజిస్ట్రేషన్ రేటు వేరు అని, ప్రభుత్వ భూమి రిజిస్ట్రేషన్ రేటు ప్రకారం రైతులు చాలా కోల్పోతున్నారని అయినప్పటికీ నష్టపరిహారం ఇవ్వడంలో సంవత్సరాలు తరబడి ఉండడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అన్నారు. 2013 భూ సేకరణ చట్టప్రకారం భూమికి భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. భూ నిర్వాసితులకు ఇండ్లు ఇండ్ల స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇండ్లలో కూడా అవకాశం కల్పించి బాధితులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్ మాట్లాడుతూ గతంలో భూ నిర్వాసితుల పక్షాన సిపిఎం ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించామని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వము నిర్వాసితులకు రావలసిన డబ్బులకు అందించాలని 2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతులతో పాటు భూమి మీద ఆధారపడిన వ్యవసాయ కార్మికులకు, వృత్తిదారులకు కూడా నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఇప్పటికైనా ప్రాజెక్టు నిర్మాణం కోసం, నిర్వాసితుల సమస్యల పైన ప్రభుత్వము వెంటనే స్పందించాలని లేకపోతే సిపిఎం ఆధ్వర్యంలో భూ నిర్వాసితులతో పెద్ద ఎత్తున పోరాటాలు, ఆందోళనలు కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, దాసరి పాండు జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, దయ్యాల నర్సింహ, సిర్పంగి స్వామి, మాయ కృష్ణ, గడ్డం వెంకటేష్, మద్దేపురం రాజు, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు కొండ అశోక్, అన్నంపట్ల కృష్ణ, కొండమడుగు నాగమణి, బస్వాపురం శాఖ కార్యదర్శి మచ్చ భాస్కర్, మండల, పట్టణ కమిటీ సభ్యులు మధ్యపురం బాల నరసింహ, మోట ఎల్లయ్య, కొండాపురం యాదగిరి, లక్ష్మీ నరసయ్య, కల్లూరి నాగమణి, వల్దాస్ అంజయ్య, ప్రజా సంఘాల నాయకులు ఈర్లపల్లి ముత్యాలు, వడ్డేబోయిన వెంకటేష్, దయ్యాల మల్లేశం, మాటూరి కవిత, నరాల చంద్రయ్య, యండి బాబు, వేముల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## డ్రగ్స్ మత్తు పదార్థాలు లేని జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతయుతంగా కృషి చేయాలి

**యాదాద్రి భువనగిరి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు**

(మండవ శ్రీశైలం.. యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... ఇండియన్ క్రానికల్..నవంబర్ 11 ):– యాదాద్రి భువనగిరి జిల్లాలో డ్రగ్స్ మత్తు పదార్థాలు లేని జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతయుతంగా కృషి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అధికారులకు సూచించారు.

మంగళవారం కలెక్టరేట్ మినీ మీటింగ్ హాల్లో అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ, భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ కృష్ణమూర్తి , అన్ని విద్యాసంస్థల ప్రిన్సిపాల్, వైద్య ఆరోగ్యశాఖ, తదితర సంబంధిత విభాగాలతో కలిసి డ్రగ్స్ నిర్మూలన పై అదనపు కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ఉండేందుకు వారికి ముందస్తు అవగాహన సదస్సులు నిర్వహించి డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతయుతంగా తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహించాలని కోరారు.

ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనారిటీ, అంగన్వాడీ కేంద్రాలు, తదితర సంక్షేమ వసతి గృహాలలో ప్రార్థనా సమయాలలో డ్రగ్ నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించాలని,ప్రత్యేక నిఘా పెట్టి నిత్యం గమనిస్తూ ఉండాలని, సూచించారు. కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు డ్రగ్స్ కు అలవాటు పడితే జీవితం నాశనం అవుతుందని అవగాహన కల్పించాలన్నారు. మున్సిపల్ పరిధి, గ్రామపంచాయతీ పరిధిలలో గుడుంబా తయారీ, రవాణా, వినియోగం పై నిఘా పెంచి, చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లా వ్యాప్తంగా డ్రగ్స్, మత్తు పదార్థాల వినియోగం పై జరిగే దుష్ పరిణామాలపై ప్రజల ప్రచారం కల్పించాలని సూచించారు.జిల్లాలో గంజాయి రవాణా సరఫరా చేసిన వారిని గుర్తించి (7) కేసులు నమోదు చేయడం జరిగిందని అన్నారు.అన్ని విభాగాల సమన్వయంతో జిల్లాలో డ్రగ్స్, గుడుంబా, మాదకద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో జిల్లా అటవి శాఖ అధికారి పద్మజ, జిల్లా విద్యా శాఖ అధికారిసత్యనారాయణ,జిల్లా ఇంటర్మీడియట్ అధికారిని రమణి, ప్రిన్సిపల్స్ సంబంధిత అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.



## సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి సీఎండీ ఎన్. బలరామ్ హామీ

భద్రాద్రి కొత్తగూడెం ఎ వాయిస్ టుడే ఎ నవంబర్ 11బీ సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ తెలిపారు ఎ కార్మికుల సమస్యల పరిష్కారానికి సంస్థ ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉందని, మెడికల్ అటెండెన్స్ నిబంధనలను సరళతరం చేస్తామని చెప్పారు. పదోన్నతులను సకాలంలో అమలు చేస్తామని, ఉద్యోగులు%-%అధికారులపై విచారణలు నిర్ణీత కాలంలో పూర్తి చేస్తామన్నారు. త్వరలో జరగనున్న వేలంలో కనీసం లి10 బొగ్గు బ్లాకులు సాధించే ప్రయత్నంలి చేస్తామని, సింగరేణిని లి100 మిలియన్ టన్నుల ఉత్పత్తి సంస్థగా అభివృద్ధిలి చేయాలన్న లక్ష్యాన్ని వెల్లడించారు. అధికారులు, కార్మికులు ఇద్దరూ 8 గంటలు సమయపాలనతో పనిచేయాలని సూచించారు. సంస్థను లిప్రమాద రహిత కంపెనీగాలి తీర్చిదిద్దడమే ధ్యేయమని, రక్షణ నియమాలను కచ్చితంగా పాటించాలన్నారు. బొగ్గు ధరను తగ్గించడం ద్వారా వినియోగదారులకు లాభం చేకూర్చామని తెలిపారు. సింగరేణి దేశవ్యాప్తంగా 10 రాష్ట్రాల్లో, అంత ర్జాతీయంగా లి5 దేశాల్లో (చిలీ, బ్రెజిల్, అర్జెంటీనా, ఆస్ట్రేలియా మొదలైనవి)లి కార్య కలాపాలు ప్రారంభించేందుకు ప్రణాళికలు ఉన్నాయని చెప్పారు. థర్మల్ ప్లాంట్‌లు, గ్రీన్ హైడ్రోజన్, మెథనాల్ ఉత్పత్తి రంగాల్లో కూడా సంస్థ అడుగుపెడుతోందన్నారు. రూ.1.25 కోట్ల ప్రమాద బీమా పథకం దేశానికి ఆదర్శమైందని, అధికారుల పీఆర్పీపై త్వరలో సానుకూల నిర్ణయం వస్తుందని తెలిపారు.



## అన్ని రకాల ధాన్యంను మద్దతు ధరతో కొనుగోలు చేయాలి

**– మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్**

మిర్యాలగూడ, నవంబర్ 11 (వాయిస్ టుడే ప్రతినిధి): రైతులు తీసుకువచ్చిన అన్ని రకాల ధాన్యంను మిల్లర్లు ఎలాంటి కొర్రీలు పెట్టకుండా మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ అన్నారు. మంగళవారం మిర్యాలగూడ సమీపంలోని సూర్య రైస్ మిల్లు తో పాటు పలు రైస్ మిల్లుల ను ఆయన రెవిన్యూ అధికారులతో కలిసి తనిఖీలు చేపట్టారు. రైతులతో మాట్లాడి సమస్యలను, ధాన్యం కొనుగోలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత రెండేళ్లుగా రైతులు పడుతున్న ఇబ్బందులను గమనించి తగు ప్రణాళికను రూపొందించుకొని రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ఏర్పాట్లను చేపడుతున్నట్లు తెలిపారు. మిర్యాలగూడ పరిధిలోని మిల్లులను వాట్సప్ ద్వారా అనుసంధానం చేసి ఏ మిల్లులో రద్దీ తక్కువగా ఉంటుందో ఆ మిల్లులకు ధాన్యమును తరలించే విధంగా ఏర్పాట్లు చేశామన్నారు. అదే విధంగా మిల్లుకు ధాన్యముతో వచ్చిన రైతుకు తగు సౌకర్యాలను, సదుపాయాలను కల్పించాలని మిల్లు యాజమాన్యాలకు సూచించారు. ప్రస్తుతం రోజుకు 6000 ట్రాక్టర్లు ధాన్యంతో ఆయా మిల్లులకు వస్తున్నాయని పోలీస్, రెవెన్యూ సహకారంతో ట్రాఫిక్ కు అంతరాయం కలగనీయకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రైతుల నుండి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవలసిన బాధ్యత ఆయా మిల్లులపై ఉన్నందున ప్రతి రైతుతో మర్యాదగా ప్రవర్తిస్తూ ధాన్యాన్ని కొనుగోలు చేయాలని తెలిపారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ఎలాంటి ధాన్యం కొనుగోలుకు అనుమతులు ఇవ్వలేదని అక్కడి నుండి ధాన్యం తెలంగాణలోకి రానివ్వకుండా తమ పరిధిలోని వాడపల్లి, నాగార్జునసాగర్ వద్ద చెక్పోస్టులను ఏర్పాటు చేసి పకడ్బందీగా తనిఖీలు చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్ రైస్ మిల్లర్స్ సభ్యులు వెంకటరమణ చౌదరి, తాహాశిల్దార్ సంతోష్ తదితరులు ఉన్నారు.



## నిషేదిత గంజాయి వంటి మత్తు పదార్థాలను రవాణా చేసే వ్యక్తుల సమాచారం అందించండి

**"చైతన్యం - డ్రగ్స్ పై యుద్ధం" కార్యక్రమాలలో భాగంగా పోలీసుల ధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ**

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే నవంబర్ 11: జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పిలుపు మేరకు నవంబర్ 15వ తేదీ వరకు జిల్లా పోలీసులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చైతన్యం-డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమాలలో భాగంగా ఈ రోజు సుజాతనగర్ పోలీసుల ఆధ్వర్యంలో సుజాతనగర్ సెంటర్ నుండి లక్ష్మీదేవిపల్లి,ఇల్లందు క్రాస్ రోడ్డు వరకు భారీ బైకు ర్యాలీని నిర్వహించడం జరిగింది.ముందుగా ఈ ర్యాలీని ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ చైతన్యం అనే కార్యక్రమం ద్వారా నిషేదిత గంజాయి వంటి మత్తు పదార్థాల బారిన యువత పడకుండా,వారికి అవగాహన కల్పించడం,గంజాయి అక్రమ రవాణాను అడ్డుకోవడం కోసం నిరంతర తనిఖీలు చేపట్టడం వంటి కార్యక్రమాలను జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు పోలీసులు చేపడుతున్న ప్రతి కార్యక్రమానికి ప్రజలు సహకరిస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు.గంజాయి అక్రమ రవాణా చేసే వారి సమాచారం అందించి భాద్యత గల పౌరులుగా తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని కోరారు.మత్తుకు బానిసలై యువత తమ భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారని అన్నారు.ఎవరైనా నిషేదిత గంజాయిని అక్రమంగా రవాణా చేస్తూ గానీ,విక్రయిస్తూ గానీ పట్టుబడితే అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుని,అవసరమైతే పీడియాక్టులను కూడా నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.అనంతరం ఎస్పీ జెండాను ఊపి బైకు ర్యాలీని ప్రారంభించారు.1000 మందికి పైగా ఈ ర్యాలీలో స్థానికులు,ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,కొత్తగూడెం 2టౌన్ సీఐ ప్రతాప్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,1టౌన్ సీఐ కరుణాకర్,లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమణారెడ్డి,సుజాతనగర్ ఎస్సై రమాదేవి సిబ్బంది పాల్గొన్నారు.

## బంజారా అనుబంధ కులాల సాహిత్యంపై పరిశోధన చేసి డాక్టరేట్ పొందిన తిరుపతి నాయక్‌కి ఘన సన్మానం



వాయిస్ టుడే ప్రతినిధి నవంబర్ 11 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం మోత్కులపల్లి పెద్ద తండాకు చెందిన గుగులోతు తిరుపతి నాయక్ ఉన్నత గ్రామీణ ప్రాంతం నుండి నిరుపేద కుటుంబంలో పుట్టిపెరిగి ఉన్నత చదువులు చదువుకొని ఉస్మానియా యూనివర్సిటీలో పిహెచ్డి విభాగంలో బంజార అనుబంధ కులాల సాహిత్యంలో పరిశోదన చేసి డాక్టరేట్ పొందారు. ఈ సందర్భంగా గుగులోతు దున్యా నాయక్ చిలుకమ్మ ల మూడవ సంతానమైన తిరుపతి నాయక్ ను మంగళవారం రోజున హుస్నాబాద్ పట్టణంలోని సింగిల్ విండో కార్యాలయంలో సింగిల్ విండో చైర్మన్ బోలిశెట్టి శివయ్య ఆధ్వర్యంలో గుగులోతు తిరుపతి నాయక్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శివయ్య మాట్లాడుతూ తిరుపతి నాయక్ ఇంకా ఉన్నత చదువులు చదువుకోవాలని మరెన్నో పరిశోదనలు చేయాలని మరెన్నో పిహెచ్డిలు డాక్టరేట్ లు పొందాలని గొప్ప గౌరవం పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుగులోతు రాంబాబు నాయక్, చాపతండా మాజీ సర్పంచ్ వీరన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితం ఆదర్శనీయం

**టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు**

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే నవంబర్ 11బీ గాంధీభవన్ లో స్వాతంత్ర్య సమరయోధులు, దేశ తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షులు కుమార్ రావు ,టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్వాతంత్ర్య పోరాటంలో పోషించిన కీలక భూమికను వివరించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన త్యాగాలను, పోరాట పటిమను నవ సమాజానికి తెలిసేలా చాటి చెప్పాలన్నారు.





## నేషనల్ ఎడ్యుకేషన్ డే జాతీయ విద్యా దినోత్సవం ఘనంగా జననీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహణ

ఝరాసంగం, (వాయిస్ టుడే) నవంబర్ 11: భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా జననీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొల్లూరు గ్రామంలోని MPPS పాఠశాలలో జాతీయ విద్యా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని నిర్వహించిన జననీ ఫౌండేషన్ తరఫున విద్యార్థులకు ఐడీ కార్డులు, పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా జననీ ఫౌండేషన్ అధ్యక్షులు చింతలగట్టు శివరాజ్ మాట్లాడుతూ "జాతీయ విద్యా దినోత్సవాన్ని మొదటిసారిగా 2008లో ప్రారంభించారు. భారత ప్రభుత్వం తొలి విద్యాశాఖ మంత్రిగా ఎంపికైన మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ఈ దినోత్సవాన్ని నిర్వహించాలని నిర్ణయించింది. ఇటువంటి కార్యక్రమాల ద్వారా గ్రామస్థాయిలో విద్యార్థులు, తల్లిదండ్రుల్లో విద్యాపై అవగాహన పెంపొందించాలి," అని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఝరాసంగం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హనుమంతరావు పాటిల్, సబ్‌ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ క్రాంతి కుమార్ పాటిల్, ఎంఈఓ శ్రీనివాస్ హాజరయ్యారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాజ్‌కుమార్, పెన్ గన్ ఎడిటర్ రాయికోటి నర్సింలు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డప్పూరు సంగమేష్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, సంగ్రామం పాటిల్, మారుతీ రావు పాటిల్, రాజు స్వామి, శ్రీకాంత్ రెడ్డి, రాఘవేందర్, డాక్టర్ జాన్ శ్రీకాంత్, దేవపుత్ర, నవీన్ పాటిల్, ఎం.విష్ణు, రాంపూర్ ప్రకాష్, సుభాష్, వీరన్న పాటిల్, ఫకృద్ధిన్, కృష్ణ, ఆశీర్వాదం, సి.మొగులప్ప, బాలప్ప, నర్సప్ప, సి.ప్రకాశ్, హరి, సంగమేష్, లక్ష్మణ్, కాశి, సంగన్న, దేవదాస్, నర్సింలు తదితరులు, గ్రామ పెద్దలు, నాయకులు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల వార్షికోత్సం

### ఖమ్మంలో ముగింపు బహిరంగ సభ విజయోత్సవానికి పిలుపు

ఝరాసంగం, (వాయిస్ టుడే) నవంబర్ 11 జహీరాబాద్: భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 100 సంవత్సరాల వార్షికోత్సవం ముగింపు బహిరంగ సభకు విజయోత్సవ పిలుపునిస్తూ సోమవారం సిపిఐ కార్యాలయంలో పోస్టర్ విడుదల జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ డివిజన్ కార్యదర్శి కే. నర్సింలు మాట్లాడుతూ నవంబర్ 16న సాయంత్రం 4 గంటలకు జహీరాబాద్ ఆర్టీసీ బస్టాండ్ వద్దకు బస్సు యాత్ర చేరుకుంటుందని, ఇందులో సిపిఐ ఎమ్మెల్సీ సత్యం, రైతు సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్య పద్మ, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ.టి. నరసింహ తదితరులు పాల్గొంటారని తెలిపారు. 1925 డిసెంబర్ 6న ఆవిర్భవించిన సిపిఐ భారతదేశ విముక్తి కోసం నిరంతరం పోరాటాలు చేసి, తెలంగాణ సాయుధ పోరాటంలో 4,500 మంది త్యాగాలతో 300 గ్రామాల విముక్తి, 10 లక్షల ఎకరాల భూవిభజన సాధించిన చరిత్ర సిపిఐదేనని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో విఫలమైన బిజెపి ప్రభుత్వ విధానాలు దేశ సంపదలను కార్పొరేట్లకు కట్టబెట్టాయని, పేదలు మరింత పేదలవుతున్నారని విమర్శించారు. డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే 100 ఏళ్ల ముగింపు బహిరంగ సభకు దేశవ్యాప్తంగా, ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల నుండి వేలాదిగా ప్రజలు, 40 దేశాల కమ్యూనిస్టు పార్టీల ప్రతినిధులు హాజరుకానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అజారుద్దీన్, అఫ్జల్, తంజుం ఏ ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు, అశ్వక్ హుస్సేన్, శంకర్, విశ్వనాథ్, మైనుద్దీన్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థునులకు దోమతెరలు, కూలింగ్ వాటర్ టిన్నుల అందజేత

గన్నవరం: గన్నవరం మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని దావాజీగూడెం బాలికల హాస్టల్ 1 విద్యార్థినులకు 15 దోమతెరలు, 3 కూలింగ్ వాటర్ టిన్నులు, 6 ఆల్ అవుట్ మిషన్లు, 6 రీఫిళ్లు మంగళవారం అందజేశారు. అంతకుముందు మానవత సంస్థ ప్రతినిధులు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు ఇష్టపడి చదవాలని, జీవితంలో ఉన్నత స్థితికి ఎదిగి తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చాలని కోరారు. ప్రభుత్వ సౌకర్యాలను, స్వచ్ఛంద సంస్థల సేవలను ఉపయోగించుకొని ఆరోగ్యకరమైన వాతావరణంలో చదువు కొనసాగించాలని కోరారు. సమావేశానికి మానవత చైర్మన్ మదుపల్లి బాలకృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. సంస్థ అధ్యక్షులు వీసం ప్రసాదరావు, కన్వీనర్ కర్ర వరప్రసాద్, ఆర్థిక శాస్త్ర పూర్వ అధ్యాపకులు జి వెంకట్రావు, పాలిటెక్నిక్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ వివి కృష్ణమోహన్, బెంగళూరు ఎయిర్ పోర్ట్ మాజీ డైరెక్టర్ ముక్కామల సుబ్బారావు, తదితరులు మాట్లాడారు. సంస్థ ఉపాధ్యక్షులు పువ్వుల ఆదినారాయణ, సహాయ కార్యదర్శి వడ్లమూడి వెంకటేశ్వరరావు, కోశాధికారి పొట్లూరు రామకృష్ణ, సభ్యులు కనకాల వెంకటేశ్వరరావు, దొడ్ల కుమార్, సహాయ సాంఘిక సంక్షేమ అధికారిణి శ్రీమతి శోభా తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ పట్టణంలో విస్తృత తనిఖీలు నిర్వహించిన జిల్లా పోలీస్ స్పెషల్ టీమ్స్



హుజూర్ నగర్ నవంబర్ 11 (వాయిస్ టుడే ప్రతినిధి): డిల్లీలో జరిగిన బాంబు పేలుళ్ల సంఘటన సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు జిల్లాలో పోలీసు శాఖ భద్రత చర్యల్లో భాగంగా హుజూర్ నగర్ పట్టణంలో జిల్లా పోలీస్ భద్రతా విభాగం పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా పౌరుల భద్రతా కు అధికప్రదన్యం ఇస్తూ ఈతనికీలు నిర్వహించారు. తనిఖీల్లో పాల్గొన్న డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసులు పట్టణంలోని. బస్టాండ్, కూరగాయల మార్కెట్, షాపింగ్ మాల్స్ వద్ద విస్తృత తనిఖీలు నిర్వహించారు. బస్సులు నిలుపు ప్రాంగణాలను, దుకాణాలు బస్సుల్లో ప్రయాణికుల లగేజీ లు అనుమానిత వ్యక్తులను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో హుజూర్ నగర్ సిఐ చరమంద రాజు, ఆర్ఎస్ఐ అన్వర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ఆదివాసి యువత గ్రామస్థాయిలోనే ఆగిపోకుండా ప్రపంచాన్ని చుట్టి రావాలి

### ఆదివాసి యువత సమ్మేళనంలో మధుయాష్కీ గౌడ్




ఎల్బీనగర్, నవంబర్ 11( వాయిస్ టుడే): ఆదివాసి గ్రామాల నుంచి వచ్చిన యువత తాము ఎంచుకున్న లక్ష్యం వైపు పట్టుదలతో కృషిచేసి.. ఉన్నత స్థానాలకు ఎదగాలని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ సౌజన్యంతో మేరా యువభారత్ ఆధ్వర్యంలో వారం రోజులపాటు జరగనున్న 17వ ట్రైబల్ యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాం ను (ఆదివాసి యువత సమ్మేళనం) కార్యక్రమం రాజేంద్రనగర్ లోని TGCAB - CTIలో ప్రారంభమైంది. చత్తీస్గఢ్, ఒడిస్సా, జార?ండ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుంచి ఆదివాసి యువత హాజరయ్యారు.

ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా హాజరై సమ్మేళనాన్ని ప్రారంభించిన మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ.. యువత ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్లు, లాయర్లు కావాలన్నా లక్ష్యాలే కాకుండా రాజకీయాల్లోనూ రావాలని సూచించారు. ఆదివాసి యువతకు రాజ్యాంగం రిజర్వేషన్ కల్పించిందని, మహిళలకు 33% రిజర్వేషన్ కూడా అమలు కానున్నాయని.. గ్రామ సర్పంచ్ నుంచి ఎంపీ వరకు పోటీ చేసే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇప్పటికీ చాలా ఆదివాసి గ్రామాలలో ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలలు, బస్సు, రోడ్డు సదుపాయాలు లేకపోవడం బాధాకరమన్నారు. దేశ నిర్మాణంలో ఆదివాసీల పాత్ర ఎంతో ఉందని, వారి శ్రమకు సరిపడా సంపద దక్కటం లేదన్నారు. సామాజిక ఆర్థిక, అసమానత నక్సలిజం వైపు ఆ ప్రాంతాల యువత వెళ_న్నారన్నారు. అందుకే చత్తీస్గడ్ ఒడిస్సా జార?ండ్ రాష్ట్రాలలో ఆదివాసీలకు సంపద లో వాటా దక్కాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఆదివాసి యువత గ్రామస్థాయిలోనే ఆగిపోకుండా... ప్రపంచాన్ని చుట్టి రావాలని, తమ ఎదుగుదలతో పాటు.. తాము పుట్టి పెరిగిన ప్రాంతాలని అన్ని రంగాలలో అభివృద్ధి వైపు నడిపించాలని సూచించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఐఎస్ అధికారి అజయ్ మిశ్రా మేరా యువ భరత్ స్టేట్ డైరెక్టర్ అన్షుమాన్ ప్రసాద్ రిటైర్డ్ డైరెక్టర్ పి. వైద్యనాథ్ రావు , హైదరాబాద్ డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ కుష్బూ గుప్తా ఎన్ఎస్ఎస్ యూత్ ఆఫీసర్ సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## సిద్దాపూర్ శివారులో చిరుత కలకలం

వాయిస్ టుడే, సంగారెడ్డి జిల్లా, ఝరాసంగం నవంబర్ 11: ఝరాసంగం మండల కేంద్రానికి సమీపంలోని సిద్దాపూర్ మార్గంలో నిన్న రాత్రి కారులో ప్రయాణం చేస్తుండగా చిరుత పులి కనిపించినట్టు సమాచారం రావడంతో కలకలం రేగింది. ఈ విషయాన్ని స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్ పాటిల్ గారు గమనించి, వెంటనే జహీరాబాద్ అటవీ శాఖ అధికారులను సమాచారం అందించారు. దీంతో ఈరోజు ఉదయం అటవీ శాఖ అధికారులు, పోలీసు సిబ్బంది కలిసి సిద్దాపూర్, ఝరాసంగం మరియు పరిసర గ్రామాల శివార్లలో, పంట పొలాల్లో విస్తృతంగా శోధన చేపట్టారు. అయితే చిరుత పులి జాడ ఎక్కడా కనిపించలేదని అధికారులు తెలిపారు. అయినప్పటికీ గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రాత్రి వేళల్లో ఒంటరిగా బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సబ్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్ పాటిల్ సూచించారు.

## భక్తి స్ఫూర్తితో 'జై శ్రీరామ్' ఇటుకల తయారీకి కలెక్టర్ ప్రత్యేక చర్యలు



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే నవంబర్ 11: భద్రాచలం శ్రీ సీతారామ దేవస్థానంలో "జై శ్రీరామ్" అచ్చుతో ఇటుకలను తయారు చేయుటకు అవసరమైన ప్రత్యేక మోల్డ్‌లను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, బెంగళూరులో ప్రత్యేకంగా తయారు చేయించి దేవస్థానం కు చేర్చడం జరిగింది. సంబంధిత సి ఎస్ సి బి మిషన్‌ను కలెక్టర్ మంగళవారం భద్రాచలం పర్యటనలో భాగంగా ప్రత్యక్షంగా పరిశీలించారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని జై శ్రీరామ్ అచ్చు ఉన్న ఇటుకలను తయారు చేసే విధంగా కార్యాచరణను ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన సూచనలను కలెక్టర్ ఈవో భద్రాచలం ఆలయ సిబ్బందికి అందించారు.




## 9 మంది గంజాయి నిందితుల అరెస్టు

మిర్యాలగూడ నవంబర్ 11 (వాయిస్ టుడే): అక్రమంగా గంజాయి విక్రయించడం తోపాటు సేవిస్తున్న తొమ్మిది మంది వ్యక్తులను మిర్యాలగూడ స్థానిక పోలీసులు అరెస్ట్ చేశారు. మంగళవారం మిర్యాలగూడ డి.ఎస్.పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిఎస్పి రాజశేఖర్ రాజు వివరాలను వెల్లడించారు. వివరాల ప్రకారం పలనాడు జిల్లా మాచర్ల గ్రామానికి చెందిన ఉప్పుటోళ్ల అమరలింగం విశాఖపట్నం ఏజెన్సీ ప్రాంతాలలో తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి మిర్యాలగూడ పట్టణానికి చెందిన మహమ్మద్ జునైద్, మహమ్మద్ గౌస్, షేక్ జావిద్, బొడ్డు శ్యామ్, పులిజాల లక్ష్మీనారాయణ, నాశ బోయిన గణేష్, బొమ్మాజీ గౌతమ్ నంద, మహమ్మద్ తాజుద్దీన్ లకు విక్రయించడంతోపాటు మరికొంతమందికి ప్యాకెట్ల రూపంలో విక్రయిస్తున్నారు. కాగా మిర్యాలగూడ పట్టణంలోని కళాభారతి సమీపంలోనీ నిర్మాణ ప్రదేశంలో ఎండు గంజాయి ప్యాకెట్లను పంపిణీ చేస్తుండగా టూ టౌన్ పోలీసులు పట్టుకున్నారు. నిందితుల తోపాటు 1.1కేజీల ఎండు గంజాయి, నాలుగు సెల్ ఫోను లను స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పి తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసుకొని కోర్టుకు రిమాండ్ చేసినట్లు పేర్కొన్నారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి గంజాయి విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మీడియా సమావేశంలో టూ టౌన్ సీఐ సోమ నరసయ్య, వన్ టౌన్ సిఐ నాగభూషణరావు, ఎస్సై లు రాంబాబు, సైదిరెడ్డి తదితరులున్నారు.

## దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

### వివరాలు వెల్లడించిన సీఐ చరమందరాజు





హుజూర్ నగర్, నవంబర్ 11 (వాయిస్ టుడే ప్రతినిధి): తాళాలు వేసిన ఇండ్లే టార్గెట్ చేస్తూ దొంగతనాలకు పాల్పడుతున్న ఆంధ్రా రాష్ట్రానికి చెందిన వ్యక్తిని మంగళవారం హుజూర్ నగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. స్తానిక పోలీస్ స్టేషన్ లో సీఐ చరమందరాజు కేసు వివరాలు తెలుపుతూ... హుజూర్ నగర్ మండల పరిధిలోని వేపలసింగారం గ్రామంలో ఈ నెల 5 న తాళం వేసిన ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి ఇంట్లో ఉన్న బీరువాలో దాచిన బంగారు ఆభరణాలు, 90 వేల నగదు దొంగించబడ్డాయని బాధితుడు ముడెం గోపిరెడ్డి ఇచ్చిన పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. గోపిరెడ్డి వ్యవసాయ పనుల నిమిత్తం ఇంటికి తాళం వేసి వెళ్ళగా అది గమనించిన మల్లికార్జున్ రెడ్డి (ఆంధ్ర రాష్ట్రం కృష్ణా జిల్లా వత్సవాయి మండలం భీమవరం గ్రామం) తాళం పగలగొట్టి ఇంట్లోకి చొరబడి బీరువాలో దాచిన బంగారు ఆభరణాలు 90 వేల రూపాయల నగదును దొంగించుకు పోయాడు. దొంగిలించిన బంగారాన్నీ కరగపోయించి మిర్యాలగూడెంలో అమ్మడానికి వెలుచుండగా హుజూర్ నగర్ ఎస్ఐ మోహన్ బాబు మంగళవారం వాహనాలు తనిఖీలు చేస్తుండగా నిందితుడు అనుమానాస్పదంగా ప్రవర్తించడంతో పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి విచారించగా ఈ విషయాలు వెలుగులోకి వచ్చాయన్నారు. నేరస్తుడు బి టెక్ చదివి ఉద్యోగం రాకపోవడం జల్సాలకు అలవాటు పడి దొంగతనాలకు పడుతున్నాడని గతంలో ఈ వ్యక్తి పై కేసులు నమోదు అయినట్లు తెలిపారు. నిందితున్ని అరెస్ట్ చేసి 5 తులాల 14 గ్రాముల బంగారం, 90 వేల నగదు, ఒక బైక్, సెల్ పోన్ స్వాధీనం చేసుకునామన్నారు. సీసీ కెమెరాల పుటేజీ సహాయంతో కేసు ను త్వరిత గతిన ఛేదించిన ఎస్ఐ మోహన్ బాబు, సిబ్బంది నాగరాజు శంభయ్య, వీరప్రసాద్ వెంకటేశ్వర్లు లను అభినందించారు. ఈ సమావేశంలో ఎస్ఐ మోహన్ బాబు పోలీస్ సిబ్బంది నాగరాజు శంభయ్య నాగ రమేష్ వీరప్రసాద్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## హాస్టల్ వర్కర్ల వేతనాలు వెంటనే చెల్లించాలి చెల్లించకుంటే విధుల బహిష్కరణ

### సిఐటియు నేత ఎస్. మహిపాల్

వాయిస్ టుడే సంగారెడ్డి జిల్లా ఝరాసంగం: జహీరాబాద్ ఎస్సీ డిపార్ట్మెంట్ కాలేజ్ హాస్టల్‌లో పనిచేస్తున్న వర్కర్లకు గత 9 నెలలుగా వేతనాలు రాక తీవ్రమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ప్రభుత్వం కార్మికుల సమస్యలను పట్టించుకోవడం లేదని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. మహిపాల్ విమర్శించారు. హాస్టల్ వర్కర్ల వేతనాలు ఇవ్వని కాంట్రాక్టర్లను వెంటనే తొలగించి, కొత్త కాంట్రాక్టర్లను నియమించాలా లేదా ప్రభుత్వమే నేరుగా వేతనాలు చెల్లించాలా అని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు సిఐటియు ఆధ్వర్యంలో ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డిఓ కి వినతిపత్రం సమర్పించారు. మహిపాల్ మాట్లాడుతూ, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా కార్మికులు మోసపోతున్నారని, తక్షణ చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టి, అవసరమైతే విధులను బహిష్కరిస్తామని హెచ్చరించారు. ఆర్డిఓ ఈ విషయాన్ని కలెక్టర్ కి నివేదిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గోపాల్, సంగీత, పద్మ, సుమలత తదితర కార్మికులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
బుధవారం, 12 నవంబరు 2025





## పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేస్తాం : కలెక్టర్ ఇలా త్రిపాఠి

నాగార్జునసాగర్, (వాయిస్ టుడే) నవంబర్ 11: బీసీ గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల ప్రతిభ, క్రీడాస్ఫూర్తి అభినందనీయమని, ఇకపై బాలుర గురుకుల పాఠశాలల్లో కూడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తామని నల్గొండ జిల్లా కలెక్టర్ లిఇలా త్రిపాఠిలి తెలిపారు. నాగార్జునసాగర్ బీసీ గురుకుల పాఠశాల మైదానంలో జరిగిన లిజిల్లా స్థాయి బీసీ గురుకుల అండర్–14, అండర్–19 క్రీడా పోటీలనులి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కోలాట నృత్యాలతో స్వాగతం పలికారు. మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే చిత్రపటాలకు పుష్పాంజలి అర్పించి, జాతీయ మరియు క్రీడా పతాకాలను ఎగురవేశారు. జిల్లాలోని 16 బీసీ గురుకుల పాఠశాలల నుంచి వచ్చిన జట్లు మార్చ్ పాస్ట్ నిర్వహించగా, కలెక్టర్ వందనం స్వీకరించారు. తరువాత మాట్లాడుతూ, విద్యార్థులు క్రీడలను అభిరుచిగా తీసుకొని లివివిఎస్ లక్ష్మణ్, మహమ్మద్ షామీ, హజారుద్దీన్లి వంటి క్రీడాకారులను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. రాష్ట్రస్థాయిలో విజయం సాధించిన విద్యార్థులను లికలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సత్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా హౌసింగ్ పీడీ రాజశేఖర్, ఆర్‌సీఓ స్వప్న, ఎంఈఓ తరి రాము, మున్సిపల్ కమిషనర్ వేణు, పలు ప్రిన్సిపల్స్, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

విజయవాడ రూరల్, నవంబర్ 11 (వాయిస్ టుడే): విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం కండ్రిక మెయిన్ రోడ్‌లో గల ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర కార్యాలయంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి 137వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆజాద్ ముస్లిం కమిటీ 64వ డివిజన్ అధ్యక్షులు అహ్మద్ అలీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా ముఖ్య అతిథిగా హాజరై, భారత తొలి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర సమరయోధుడు, విద్యావేత్త మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

తరువాత ఆయన మాట్లాడుతూ, “భారతదేశంలో విద్యాభివృద్ధికి బాటలు వేసిన తొలి మార్గదర్శి మౌలానా ఆజాద్ . ఆయన గుణాత్మక విద్యకు మార్గం చూపిన గొప్ప విజనరీ వ్యక్తి, నీతి నిజాయితీకి ప్రతిరూపం. ఐఐటీ స్థాపనకు పునాదులు వేసిన ఆయన, విద్య ద్వారానే స్వాతంత్ర్యం సాధ్యమని ప్రజలకు చాటి చెప్పారు,” అని పేర్కొన్నారు. ఆయనతో పాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మౌలానా షేక్ సాజిద్ అలీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు యండి కాలేషా, రాష్ట్ర సహాయ కార్యదర్శి సయ్యద్ మౌలాలి, రాష్ట్ర అధికార ప్రతినిధి సిలార్ బేగ్, సభ్యులు షేక్ మస్తాన్ వలి, నగర ఉపాధ్యక్షులు ఉమర్ ఫారూఖ్, యూత్ నాయకులు షేక్ నాగూర్, అబ్దుల్ ముఖిత్, అబ్దుల్ అలీమ్, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో స్థానిక పెద్దలు సాదిక్, డి. యాకోబు తదితరులు కూడా హాజరై నివాళులర్పించారు.




## (ఖని )లోబాంబు స్క్వాడ్‌తో తనిఖీలు..!

పెద్దపల్లి జిల్లా: నవంబర్. 10 (వాయిస్ టుడే) గోదావరిఖని: వన్ టౌన్ పరిధిలో బాంబు స్క్వాడ్, జాగిలాలతో విస్తృత తనిఖీలు. ఢిల్లీలో బాంబు పేలుళ్ల నేపథ్యంలో గోదావరిఖని వన్ టౌన్ పోలీసులు అలర్ట్ అయ్యారు. ఈ రోజు పెద్దపల్లి జిల్లా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో గోదావరిఖని పట్టణ పోలీసుల నేతృత్వంలో నగరంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. పారిశ్రామిక నగరంలో రద్దీగా ఉండే ప్రాంతాలలో పోలీసులు బాంబు స్క్వాడ్, జాగిలాలతో తనిఖీలు చేపట్టారు. జనసంచారం ఎక్కువగా ఉండే ఏరియాలలో పోలీసులు అడుగడుగునా సోదలు జరిపారు. పట్టణంలోని గోదావరిఖని బస్టాండ్, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, అదేవిధంగా ప్రధాన చౌరస్తా, లక్ష్మీ నగర్ బజార్, ఓల్డ్ అశోక్ థియేటర్ ఏరియా తోపాటు నగరంలోని వివిధ ప్రాంతాలలో పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. ప్రతి ప్రాంతాన్ని క్షుణ్ణంగా సోదా చేశారు. అదేవిధంగా నిత్యం రద్దీగా ఉండే దుకాణ సముదాయాల ప్రాంతాల్లో నిలిచి ఉన్న వాహనాలను బాంబు స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టారు. బస్టాండ్ ప్రాంతాన్ని బాంబు స్క్వాడ్ సిబ్బంది తనిఖీలు జరిపింది. అనుమానం వచ్చిన వస్తువులనుబ్యాగ్ లను జాగిలాలతో సోదాలు చేశారు. తనిఖీ లలో ఎస్ ఐ రమేష్, భూమేష్, అనూష తో పాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది, బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువతి మృతి



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి నవంబర్ 11: బోయిన్పల్లి మండలం కొడురుపాకలో జరిగిన రోడ్డు ప్రమాదం లో యువతి మృతి చెందినట్లు ఎస్ ఐ రమాకాంత్ తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం లంబాడిపల్లి గ్రామానికి చెందిన జెట్టి కళ్యాణి 25 తన మేనబావ బరిగల శ్రీశైలంతో కలిసి TS02FG5926గల పల్సర్ బైక్ పై కోదురుపాక గ్రామ సమీపంలోని మిడ్ మానేరు డ్యాం కట్టపైకి వెళ్లి తిరిగి వస్తుండగా కొదురుపాక ఎదురుగా వచ్చిన బోయినపల్లి మండలం అంతపల్లి కి వీరల శరత్ చంద్రారెడ్డి TS F5252 నంబర్ గల కారు అతివేగంగా మరియు నిర్లక్ష్యంగా నడపడం వల్ల బైక్‌ను ఢీకొనగా, బరిగల శ్రీశైలం మరియు కళ్యాణి కిందపడగా కళ్యాణి తలకు తీవ్ర గాయమై ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం రాత్రి 8.54 గంటలకు మృతి చెందగా మృతురాలి తండ్రి జెట్టి కుమారస్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి బోయినపల్లి పోలీసులు దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై రమాకాంత్ తెలిపారు.

## డిసిసి కార్యాలయంలో జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

### స్థానిక సంస్థల ఎన్నికల నాటికి పూజిస్తాయి కమిటిల నియామకం పూర్తి చేయాలి




కరీంనగర్,నవంబర్ 11(వాయిస్ టుడే):బూత్ స్థాయిలో కమిటీల నియామకం..స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళా కాంగ్రెస్ నేతల గెలుపే లక్ష్యంగా జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి ఆధ్వర్యంలో డిసిసి కార్యాలయంలో జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో బూతు స్థాయిలో మహిళా కాంగ్రెస్ బలోపేతం, పార్టీ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేయడం వంటి అంశాలపై మహిళా నేతలతో చర్చించడం జరిగింది.స్థానిక సంస్థల ఎన్నికల నాటికి బూతు స్థాయిలో మహిళా కమిటీల నియామకం పూర్తి చేయాలని,ఎన్నికలకు సంసిద్ధం కావాలని సత్య ప్రసన్న రెడ్డి గారు కార్యవర్గ సభ్యులకు సూచించినారు. ఎన్నికల బరిలో నిలిచే మహిళా నేతల గెలుపు కోసం ఆయా ప్రాంతాలకు చెందిన మహిళ కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు కృషి చేయాలని వారి గెలుపులో భాగస్వాములు కావాలని ఆదేశించారు.ఈ సందర్భంగా గడిచిన నెలరోజులలో జిల్లావ్యాప్తంగా మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాల నివేదికను జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి కార్యవర్గ సభ్యుల సమక్షంలో పిసిసి మహిళా కాంగ్రెస్ ప్రతినిధికి అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు గాజుల సుకన్య, ప్రధాన కార్యదర్శి వంగల జ్యోతి రెడ్డి, కార్యదర్శి వంగల కల్యాణి రెడ్డి,నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి. వెన్నం రజిత రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు, అసెంబ్లీ ఇన్చార్జులు, పద్మ,హసీనా, హుజురాబాద్ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పుష్పలత,మండల కాంగ్రెస్ అధ్యక్షులు దేవేంద్ర,రాధ, జిల్లా ఉపాధ్యక్షులు మల్లిక,స్వప్నశ్రీ, ప్రధాన కార్యదర్శిలు స్వరూప,సుజాత, కార్యదర్శులు శిల్ప,సునీత, జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు మండల పట్టణ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు,డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు, మహిళా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి కళోత్సవ్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించిన జిల్లా పాలనాధికారి

కరీంనగర్,నవంబర్ 11(వాయిస్ టుడే): ఈ నెల 6,7 వ తేదీలలో రాష్ట విద్యాశాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని టి.జి.ఐ.ఆర్.డి.(తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థ), రాజేంద్రనగర్ లో జరిగిన రాష్టస్థాయి కళా ఉత్సవ్ పోటీలలో స్థానిక నగరం లోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాల9 వ తరగతి కి చెందిన యన్. ప్రమధ శ్రీ , యస్.శ్రీ సాన్విక ,కె. శ్రీ వికాస్, కె. వైష్ణవి లు రాష్ట్రస్థాయి గాత్ర సంగీత పోటీల బృంద విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొదటి బహుమతి పొంది,జాతీయస్థాయికి ఎంపికై సమగ్ర శిక్ష జాయింట్ డైరెక్టర్ రాజీవ్,ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ శ్రీనాథ్ చేతులమీదుగా మెమొంటో, సర్టిఫికేట్స్ మరియు 5000/– రూపాయల నగదు బహుమతిని అందుకున్నారు. జిల్లాపాలనాధికారి పమేలా సత్పతి స్థానిక కలెక్టర్ కార్యాలయంలో జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థులను మరియు సంగీత ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వినోద్ రావు,హన్మంత రావు, ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ,సంగీత ఉపాధ్యాయులు జితుమణి శర్మ, కిరణ్ పాల్గొన్నారు.



## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి

వాయిస్ టుడే మహబూబ్నగర్ జిల్లా నవంబర్ 11: (జడ్చర్ల )నవాబ్ పేట్ మండలంలోని వివిధ గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కారుకొండ (ఐకేపీ), కూచూర్ , ఇప్పటూరు నవాబ్ పేట్ గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులతో సంభాషించారు. ఈ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ప్రతి గ్రామంలో వడ్ల కొనుగోలు సజావుగా జరిగేలా అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మద్దతు ధరల వద్ద వడ్లు కొనుగోలు జరుగుతాయని హామీ ఇచ్చారు. అనంతరం యన్మన్ గండ్ల గ్రామంలోని ప్రభుత్వ వసతిగృహం మరియు జూనియర్ కళాశాలలో నిర్మించబడనున్న నూతన తరగతి గదుల భవనాల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ నిర్మాణాలు పూర్తవుతే గ్రామంలోని విద్యార్థులకు మెరుగైన వసతులు లభిస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.



## వికలాంగులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి

### ఎమ్మెల్యేకు వినతి

వాయిస్ టుడే మహబూబ్నగర్ జిల్లా నవంబర్ 11 : (జడ్చర్ల) నవాబుపేట్ మండలం పలు అభివృద్ధి కార్యక్రమాల సందర్భంగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, కి వికలాంగుల అక్కల పోరట సమితి. జిల్లా అధ్యక్షులు. కోడిగంటి జైపాల్ రెడ్డి. వికలాంగుల సమస్యలపై. వికలాంగులకు. పింఛన్ 6000 పెంచాలని. ఆర్టీసీ బస్సులో. ఉచిత ప్రయాణం కల్పించాలని మరియు ఐదు పర్సెంట్ రిజర్వేషన్ కనిపించాలని. బ్యాక్లాగ్ పోస్టులు ఫిలప్ చేయాలని కొత్త పింఛన్లు ఇవ్వాలని. అదేవిధంగా వృద్ధులకు ఒంటరి మహిళలకు. వితంతువులకు. బిడి కార్మికులకు. కల్లుగీత కార్మికులకు. పింఛన్ 4000 రూపాయలు ఇయ్యాలని. వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి. జిల్లా కార్యదర్శి హరినాయక్. వీరేశం, శ్రీను,పెంటయ్య , వికలాంగులు పాల్గొన జరిగింది. ప్రభుత్వ విచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని వినతి పత్రం అందజేశారు.



## డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడిన 77 మందికి జరిమానాలు

### మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష, జరిమానా తప్పదు, తస్మాత్ జాగ్రత్త: సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ.

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ నవంబర్ 11: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్ పరిధి లో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్ ఆదేశాల మేరకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 77 మంది మందు బాబులు పట్టుబడగా వారిని సిరిసిల్ల పట్టణ పోలీసులు మంగళవారం రోజున కోర్టులో ప్రవేశపెట్టగా 77 మంది మందు బాబులకు జరిమానాలు విధిస్తు మేజిస్ట్రేట్ జయశ్రీ గారు తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ కృష్ణ తెలిపారుబీ 3 కి ఒక్కొక్కరికి 6000/– రూపాయలు జరిమానాబీ 25 మందికి ఒక్కొక్కరికి 5000/– రూపాయల జరిమానబీ ఇద్దరికి ఒక్కొక్కరికి 1500/– రూపాయల జరిమనబీ 47 మందికి ఒక్కొక్కరికి 1000 రూపాయల జరిమానాబీ సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ, ట్రాఫిక్ ఎస్.ఐ దిలీప్ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు.

ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ... ప్రతి రోజు పట్టణ ప్పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరైఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని,ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మధ్యాహ్న భోజనం వికటించడం చాలా బాధాకరం - కారకులపైన కఠిన చర్యలు తీసుకోవాలి

### పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్



జమ్మికుంట నవంబర్ 11 (వాయిస్ టుడే): మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో నిన్న 10 నవంబర్ సోమవారం రోజున మధ్యాహ్నం భోజన పథకంలో ఫుడ్ పాయిజన్ ఐ 26 మంది విద్యార్థులు ప్రభుత్వ ఆసుపత్రిలో అడ్మిట్ కావడం జరిగింది. హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో సంఘటన స్థలానికి చేరుకొని సంబంధిత అధికారులను కలిసి ఫుడ్ ఇన్స్పెక్టర్ ఎమ్మార్వో స్థానిక ఎంఈఓ లతో కలిసి విద్యార్థుల సమస్యలను మధ్యాహ్న భోజన పథకంలో జరిగినటువంటి లోపాలను తెలుసుకొని వారికి ధైర్యం చెప్పి ఇలాంటి సమస్యలు మళ్లీ పునరావృతం కావద్దని పాఠశాల సిబ్బందితో మాట్లాడి ఈ సమస్యకు కారణమైనటువంటి వ్యక్తులపై తక్షణమే చర్య తీసుకోవాల్సిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి, మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పొనగంటి మల్లయ్య, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్, సేవాదళ్ పట్టణ అధ్యక్షుడు పవన్, కౌన్సిలర్స్ బొంగోని వీరన్న గౌడ్, పిట్టల రమేష్ , శ్రీహరి యువజన కాంగ్రెస్ నాయకులు దొడ్డే నవీన్ , సందీప్, ప్రణయ్, ప్రవీణ్, సురేష్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు





**- అలరించిన విద్యార్థుల నృత్యాలు**
**- విద్యతోనే మార్పు సాధ్యం**
**- ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్**

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 11 (వాయిస్ టుడే)బీ విద్యార్థినులు ప్రణాళిక ప్రకారం చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకల సందర్భంగా తంగళ్లపల్లి టీఎంఆర్ఈఐఎస్ విద్యాలయం మంగళవారం ఘనంగా నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు, బాలకార్మిక నిర్మూలన అంశాలపై ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఇంటర్ విద్యార్థులు ఏమి చదువుతున్నారు? తర్వాత ఏమి చదువుతారు? వారు ఆసక్తి ఏంటి? అని ఇంచార్జి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పలువురు టీచర్లకు ప్రశంసా పత్రాలు పంపిణీ చేశారు. ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ను నిర్వాహకులు సన్మానించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని నిత్యం తమ విద్యాలయంలోని లైబ్రరీలో బుక్స్, దిన పత్రికలు చదవాలని సూచించారు. సోషల్ మీడియా కు దూరంగా ఉండాలని, పుస్తకాలకు దగ్గరగా ఉండాలని పిలుపు ఇచ్చారు. విద్యార్థిని కుటుంబ నేపథ్యం ఎలా ఉన్నా సరే అత్యున్నత లక్ష్యంతో ముందుకు వెళ్లాలని సూచించారు. విద్యతోనే వ్యక్తిగత, సామాజిక మార్పు సాధ్యమని పేర్కొన్నారు. పలు ఉదాహరణలు వివరించారు. మంచిగా చదివే వారికే ఉన్నత అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు. అన్ని తరగతుల సిలబస్ ఫిబ్రవరిలోగా పూర్తి చేయాలని, గత పది సంవత్సరాల బోర్డ్ పరీక్ష పేపర్స్ తీసుకొని, ఫైనల్ పరీక్ష వరకు సాధన చేయించాలని ఆదేశించారు. ఈ విద్యాలయం నుంచి విద్యార్థులు వచ్చే ఏడాది పలు జాతీయ విద్య సంస్థల్లో సీటు సాధించాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థిని మంచిగా విద్యను అభ్యసించి టీచర్, లాయర్, ఇంజనీర్, డాక్టర్ తదితర వృత్తులు వివిధ ఉద్యోగాల్లో స్థిరపడాలని, ఆర్థికంగా స్వతంత్రత సాధించాలని సూచించారు. ఇష్టపడి చదివి.. ప్రతి సబ్జెక్టులో రాణించాలని, పోషకాహారం నిత్యం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి భారతి, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, తహసీల్దార్ జయంత్, ప్రిన్సిపాల్ ఉర్సా ఫాతిమా. మైనార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## మైనారిటీ స్కూల్లో ఘనంగా మైనారిటీ వెల్ఫేర్ డే కార్యక్రమం

జమ్మికుంట, నవంబర్ 11 (వాయిస్ టుడే): మైనారిటీ వెల్ఫేర్ డే నేషనల్ ఎడ్యుకేషన్ డే సందర్భంగా జమ్మికుంట( ఇందిరానగర్)కు చెందిన తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ గర్ల్స్ 1 పాఠశాలలో మంగళవారం రోజున మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్, జన్మదినం రోజును పురస్కరించుకొని నవంబర్ 11న నేషనల్ ఎడ్యుకేషనల్ డే ను ఘనంగా ప్రిన్సిపల్ నాధియా ఫర్నాజ్, ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్య కళలతో ఆటపాటలతో పలువురిని ఆలకించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అనంతరం స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లో జిల్లా మరియు రాష్ట్రంలో పథకాలు సాధించిన విద్యార్థులకు విద్యలో మండల టాపర్లకు జిల్లా టాపర్లకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మైనారిటీ నాయకులు, జమ్మికుంట ఖురేషి మజీద్ అధ్యక్షులు ఎండి జాకీర్, ముఫ్తి మాసూం సహాబ్, ఎండి చాంద్, జయభారతి స్కూల్ కరస్పాండెంట్ ప్రతాప్ రెడ్డిలతోపాటు ఉపాధ్యాయురాల్లు విద్యార్థుల తల్లిదండ్రులు, పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## నేషనల్ లెవెల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో హుజురాబాద్ విద్యార్థుల ప్రతిభ

హుజురాబాద్, నవంబర్ 11 (వాయిస్ టుడే): గ్లోబల్ శోటోకాన్ కరాటే డో ఇండియా కరీంనగర్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్కే జలీల్ ఆధ్వర్యంలో కరాటే శిక్షణ పొందుతున్న హుజురాబాద్ పట్టణం కరాటే విద్యార్థులు కాజీపేట లోని ఎజిఆర్ గార్డెన్స్ లో శోటోకాన్ కరాటే డు అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన నేషనల్ లెవెల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొని వివిధ కేటగిరీలలో 6 గోల్డ్ మెడల్స్ మరియు ఒక సిల్వర్ మెడల్ సాధించిన విద్యార్థులను హుజురాబాద్ పట్టణంలో నీ స్థానిక న్యూ కాకతీయ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ ఘనంగా సన్మానించి



సర్టిఫికెట్స్ అందజేసినారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, డిటిఎఫ్ రాష్ట్ర నాయకులు పల్కల ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కరాటే మాస్టర్ జలీల్ కృషిని కొనియాడుతూ జాతీయస్థాయి కరాటే పోటీలలో గోల్డ్ సిల్వర్ మెడల్స్ సాధించిన విద్యార్థులను అభినందించి తమ హర్షాన్ని వ్యక్తం చేసినారు. కరాటే పిల్లల్లో శారీరక దృఢత్వంతో పాటు మానసిక పరిపక్వతను పెంపొందించి వారిలో సామాజిక స్పృహతో పాటు జాతీయ సమైక్యత భావాన్ని పెంపొందించడమే కాకుండా క్రమశిక్షణతో కూడిన భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతుందన్నారు. ముఖ్యంగా ఆడపిల్లలలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడంతోపాటు వారు ధైర్యంగా ముందడుగు వేయగలుగుతారని అభిప్రాయపడినారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ గణేష్ , న్యూ కాకతీయ మోడల్ స్కూల్ డైరెక్టర్ గోపాల్, మహాత్మ జ్యోతిరావు పూలే మాజీ చైర్మన్ ఉప్పు శ్రీనివాస్ పటేల్, అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ మాజీ అధ్యక్షులు ఎండి ఖలీద్ హుస్సేన్, గోస్కుల మధు, గోస్కుల నాగమణి, మైనార్టీ నాయకులు ఎండి తౌసిక్ పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు బండి సంజయ్ చేయూత

**12,292 మంది విద్యార్థులకు పరీక్ష ఫీజు చెల్లింపు**
**- బిజెపి సీనియర్ నాయకులు పవన్ రెడ్డి**



ఇల్లందకుంట, నవంబర్ 11 (వాయిస్ టుడే): కేంద్ర సహాయక మంత్రి ఎంపీ బండి సంజయ్ కుమార్ తన జీతం డబ్బులను పదవ తరగతి విద్యార్థుల పరీక్ష ఫీజుకు కోసం ఉమ్మడి జిల్లాల కలెక్టర్లకు చెక్కు ద్వారా అందజేసినట్లు, ఇల్లందకుంట మండల బిజెపి సీనియర్ నాయకులు మట్ట పవన్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఇల్లందకుంట మండల కేంద్రంలోని ఒక ప్రకటన ద్వారా మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో చదువుతున్న 12,292మందికి విద్యార్థులకు ఫీజులు చెల్లిస్తూ, ఉమ్మడి జిల్లాల కలెక్టర్లకు మంత్రి బండి సంజయ్ తమ జీతం డబ్బులను చెక్కు ద్వారా అందజేసినట్లు తెలిపారు, అలాగే అతి త్వరలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 9వ తరగతి విద్యార్థులకు సైతం సైకిలను అందజేయనున్నట్లు పేర్కొన్నారు, రాబోయే సంవత్సరంలో కూడా మోడీ కిడ్స్ పేరుతో ఒకటి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న పిల్లలందరికీ స్కూల్, బ్యాగ్స్, నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్లు వాటర్ బాటిల్స్ అందజేస్తున్నట్లు తెలియజేశారు, చదువుతున్న ఉమ్మడి జిల్లాల విద్యార్థుల తరపున మంత్రి బండి సంజయ్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే గతంలో పదవ తరగతి విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారన్నారు.రాబోయే సంవత్సరంలో కూడా మోడీ కిడ్స్ పేరుతో ఒకటి నుండి ఆరవ తరగతి వరకు చదువుతున్న పిల్లలందరికీ స్కూల్, బ్యాగ్స్, నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్లు వాటర్ బాటిల్స్ అందజేస్తున్నట్లు తెలియజేశారు, చదువుతున్న ఉమ్మడి జిల్లాల విద్యార్థుల తరపున మంత్రి బండి సంజయ్ కుమార్ కి మట్ట పవన్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజల భద్రత, భరోసాకు విస్తృత తనిఖీలు - పట్టణ సి ఐ రామకృష్ణ గౌడ్





జమ్మికుంట నవంబర్ 11 (వాయిస్ టుడే): సోమవారం ఢిల్లీలో చోటుచేసుకున్న బాంబు పేలుడు సంఘటనల నేపథ్యంలో, దేశవ్యాప్తంగా భద్రతా సంస్థలు హై అలర్ట్‌ను ప్రకటించాయి. ఈ నేపథ్యంలో తెలంగాణలోని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ అలం ఆదేశాల మేరకు భద్రతను పటిష్టం చేసేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. ఈ చర్యల్లో భాగంగా, నార్కోటిక్ సిఐ పుల్లయ్య, జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. ముఖ్యంగా జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాలైన బస్టాండ్, రైల్వే స్టేషన్ తో పాటు ఇతర రద్దీ ప్రాంతాలలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో డాగ్ స్క్వాడ్ పాల్గొంది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించడానికి, ప్రజల భద్రతకు భరోసా ఇవ్వడానికి ఈ ముమ్మర తనిఖీలు చేపట్టారు. భద్రతా సిబ్బంది ప్రజలకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ తనిఖీలలో ఎస్ఐ లు నాగరాజు,సతీష్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప్పల్ రైల్వే గేటు వద్ద గుంతలను వెంటనే పూడ్చివేయాలి

**అధికారుల నిర్లక్ష్యం తగదు, తక్షణమే చర్యలు తీసుకోవాలి**

**- ఎన్ హెచ్ ఆర్ సి. కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధి ఇటిక్యాల స్వరూప, హుజురాబాద్ మండల అధ్యక్షురాలు తాళ్లపల్లి దేవేంద్ర**



హుజురాబాద్ నవంబర్ 11 (వాయిస్ టుడే) : పరకాల- హుజురాబాద్ రహదారికి ఉప్పుల రైల్వే గేటు వద్ద రోడ్డుపై ఏర్పడిన గుంతలను వెంటనే పూడ్చాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధి ఇటిక్యాల స్వరూప, హుజురాబాద్ మండల అధ్యక్షురాలు తాళ్లపెల్లి దేవేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనదారులు ఈ గేటు వద్ద ఎంతో ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు ఎప్పటికప్పుడు రోడ్డును మరమ్మత్తు చేసి సౌకర్యంగా ఉంచాలని వారు అన్నారు. రైల్వే గేటు ఓపెన్ అయ్యే సమయంలో ఈ గుంతల వల్ల వాహనదారులు సకాలంలో పట్టాలను దాటలేకపోతున్నారని వారు అన్నారు. సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హుజరాబాద్ మండల ఉపాధ్యక్షురాలు జంపాల సువర్ణ, పట్టణ అధ్యక్షురాలు మల్లెల సరిత, జమ్మికుంట మండల ఉపాధ్యక్షురాలు లలిత, పట్టణ అధ్యక్షురాలు హేమలత తదితరులు పాల్గొన్నారు.



## సనాతన హిందూ సేవా సమితి సభ్యుల దాతృత్వం

**-పేద అనాధలకు దుప్పట్లు పంపిణీ**

వరంగల్ ( వాయిస్ టుడే ) నవంబర్ 11 : సనాతన హిందూ సేవాసమితి నుండి 128 వ సేవా కార్యక్రమన్ని ఏ ఆధారం లేక రోడ్ల పై ఫుట్ పాత్ లపై బస్టాండ్ లో స్టేషన్ ఆవరణలో నిద్రించే అభాగ్యులకు చలికాలం సందర్భంగా దుప్పట్లు పంచడం జరిగింది. నగరం లో సోమవారం రాత్రి 10 గంటల నుండి అర్ధరాత్రి 1 గంట వరకు స్టేషన్, బస్టాండ్,, అండర్ బ్రిడ్జ్ సి కే యం హాస్పిటల్,జేపీన్ రోడ్, ఎస్ వి యన్ రోడ్ మండి బజార్,దేశాయిపేట, యం జి యం హాస్పిటల్,భద్రకాళి గుడి, ములుగు రోడ్, కాశి బుగ్గ, లేబర్ కాలనీ, నర్సంపేట రోడ్, ఖమ్మం రోడ్,శివ నగర్ ఇలా పలు ఏరియా లు తిరుగుతూ 50 మందికి దుప్పట్లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రూప్ వ్యవస్థాపకుడు తాళ్లపల్లి నగేష్,సలహాదారులు అంచూరి వేణు గోపాల్, ప్రతాపగిరి గణేష్,గ్రూప్ సభ్యులు బడుగు రాము, గంగిడి ధర్మారెడ్డి,బైరిశెట్టి కార్తీక్, పెరుమాండ్ల శ్రవణ్, చందా రమేష్, మేరుగు కరుణాకర్, దిడ్డి మోహన్,దమరకొండ పూర్ణ, మందాటి భారత్ పాల్గొన్నారు.



## సి సి ఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం - హర్షం వ్యక్తం చేసిన రైతులు

సిద్ధిపేట నవంబర్ 11 (వాయిస్ టుడే): పత్తి కొనుగోళ్ల కోసం దేశ వ్యాప్తంగా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా రైతులకు మద్దతు ధరకోసం, దళారుల నుండి రైతులను కాపాడడానికి ఆయా రాష్ట్రాల మార్కెటింగ్ శాఖ తో కలిసి పత్తి కొనుగోళ్లు ప్రారంభించిన విషయం అందరికీ తెలిసిందే. సోమవారం రోజు సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మార్కెట్ పరిధిలోని ఇబ్రహీంనగర్ గ్రామంలో గల పత్తి మిల్లులో సి సి ఐ కొనుగోళ్లు ప్రారంభం చేసింది. ఈ కేంద్రం ఏర్పాటు చేసి పత్తి కొనుగోళ్లు ప్రారంభించడం తో చిన్నకోడూరు మండల పరిసర ప్రాంత రైతులకు ఎంతో ఉపశమనం కలిగింది అని ఈ సందర్భంగా మిల్లు కు పత్తి తీసుకు వచ్చిన రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ సి సి ఐ వారు మార్కెట్ శాఖ తో కలిసి రైతులకు మద్దతు ధర కల్పించి పత్తి కొనుగోలు చేస్తున్నందుకు సంతోషం గా ఉందని అన్నారు. సి సి ఐ వారి సూచనల మేరకు పత్తి లో తేమ శాతం లేకుండా ఆర బెట్టుకుని తీసుకురావాలని , ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని, ప్రభుత్వం ప్రకటించినట్లు కపాస్ కిసాన్ ఆప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకుని మిల్లుకు పత్తి తీసుకురావాలని అధికారులు సూచించారు. ఈ ప్రారంభోత్సవం లో పలు శాఖల అధికారులు, మిల్లు యాజమాన్యం మరియు రైతులు పాల్గొన్నారు.